ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
సోమవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 29.0। కనిష్ఠం 12.0



ఆదిలాబాద్
జిల్లా వార్తలు

మంగళవారం 11 నవంబరు 2025

వణుకు పుట్టిస్తున్న చలి..

- ఆదిలాబాద్‌లో అత్యల్పంగా 10.4 ఉష్ణోగ్రత నమోదు
- జిల్లాపై 19 వరకు ప్రభావం

ఆదిలాబాద్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): శీతల గాలుల ప్రభావంతో ఆదిలాబాద్ జిల్లాలో చలి తీవ్రత పెరిగి పోతుంది. గత వారం రోజులుగా కనిష్ఠ ఉష్ణోగ్రతలు వేగంగా పడిపోతున్నాయి. దీంతో రాత్రి,పగలు అనే తేడా లేకుండానే చలి ప్రభావం కనిపిస్తుంది. సోమవారం జిల్లా సగటు గరిష్ఠ ఉష్ణోగ్రతలు 29.0డిగ్రీలు కాగా కనిష్ఠంగా 12.0 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అత్యల్పంగా గాదిగూడ మండలం లోకారి (కె)లో 10.4, బోథ్ మండలం పొచ్చెరలో 10.8, నేరడిగొండలో 11.0, బజార్‌హత్నూర్‌లో 11.5, భీంపూర్ మండలం అర్లి(టి)లో 11.6, గుడిహత్నూర్‌లో 12.1డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మారుమూల గిరిజన గ్రామాల్లోని ప్రజలు చలి తీవ్రతతో వణికి పోతున్నారు. సాయంత్రం, ఉదయం వేళల్లో చలి మంటలు వేసుకుంటు వెచ్చదనాన్ని పొందుతున్నారు.ఈ నెల 19 వరకు జిల్లాపై శీతల గాలుల ప్రభావం అధికంగా ఉంటుందని అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. చిన్న పిల్లలు, వృద్ధులు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. రాత్రి, ఉదయం వేళల్లో అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దని పేర్కొంటున్నారు.



ఆదిలాబాద్ పట్టణ పరిసర ప్రాంతాలను కమ్మేసిన పొగమంచు



చలి తీవ్రతకు వెచ్చని దుస్తులు ధరించి వెళ్తున్న స్థానికులు



పెద్ద రథం ముందు బల్లెలతో ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

- పెద్దరథంపై శ్రీమన్నారాయణుడి ఊరేగింపు
- జైనథ్‌లో భక్తిశ్రద్ధలతో కొనసాగని రథయాత్ర
- అశేష జనవాహిని మధ్య రథానికి పూజలు
- భారీ సంఖ్యలో హాజరైన భక్తజనం
- భారీ బందోబస్తు నిర్వహించిన పోలీసులు

వివరాలు 7వ పేజీలో..



● అశేష భక్తజనం మధ్య సాగుతున్న రథోత్సవం

కన్నులపండువగా లక్ష్మీనారయణ స్వామి జాతర

నేడు డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళా

ఉట్నూర్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇంపార్టికస్ ఆధ్వర్యంలో మంగళవారం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు, ఐసీఐసీఐ బ్యాంకు, యాక్సిస్ బ్యాంక్, సీబీటీఐ బ్యాంకు మరియు కోటక్ మహేంద్ర బ్యాంకులలో ఉద్యోగాలకు జాబ్‌మేళా నిర్వహించి ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ ప్రతాప్‌సింగ్ తెలిపారు. ఈ ఉద్యోగాలకు ఏదైనా డిగ్రీ 50 శాతం మార్కులతో పూర్తి చేసుకుని, 26 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న వారు అర్హులు అన్నారు. ఇందులో ఎంపికైన వారికి రూ.20 వేలకు పైగా జీతం ఉంటుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ సర్టిఫికేట్లతో ఆధార్, పాన్ కార్డులతో 11న ఉదయం 10గంటలకు కళాశాల ప్రాంగణంలో హాజరు కాగాలన్నారు. వివరాలకు టీఎస్‌కేసీ కో ఆర్డినేటర్ ముజీబ్, మెంటర్ చైతన్యనను సంప్రదించాలన్నారు.

నేటి నుంచి సోయా కొనుగోళ్ల నిలిపివేత

నేరడిగొండ, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలో గల సోయా కొనుగోలు కేంద్రంలో మంగళవారం నుంచి కొనుగోళ్లు నిలిపివేస్తున్నట్లు సీఈవో నాగభూషణ్ తెలిపారు. అనివార్య కారణాల వల్ల సోయా కొనుగోలు తాత్కాలికంగా నిలిపివేయడం జరిగిందని, మళ్లీ కొనుగోళ్ల షెడ్యూల్ పెడతామని, అప్పటి వరకు సోయా కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావద్దని కోరారు.


దివ్యాంగులకు అండగా నిలవాలి

ఆదిలాబాద్ టౌన్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : దివ్యంగుల సంక్షేమంపై ప్రభుత్వం దృష్టి సారించాలని ఎన్‌పీఆర్‌డీ గౌరవ అధ్యక్షుడు బండి దత్తాత్రి అన్నారు. సోమవారం ఎన్‌పీఆర్‌డీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి పలు డిమాండ్లను వెల్లడించారు. దివ్యంగులకు పెంచిన పెన్షన్ ఇవ్వాలని, పక్క ఇండ్లు అందించి ఆదుకోశాలని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్పీఆర్డీ సంఘం నాయకులు ఆరీఫా, ఆశన్న, తదితరులు పాల్గొన్నారు.

దళారీ... గద్దలు

జిల్లాలో అక్రమ పత్తి కొనుగోళ్లు..

జోరుగా సాగుతున్నాయి. అన్నదాతల కష్టమంతా దళారుల పాలవుతున్నా.. అడిగే వారే కరువవుతున్నారు. పండించిన ఏ పంటనైనా మార్కెట్ యార్డుల్లోనే విక్రయించాల్సి ఉంటుంది. కానీ రైతుల అవసరాలను ఆసరాగా చేసుకుంటున్న దళారులు.. అడ్డగోలు దందాలకు ఎగబడుతున్నారు. మద్దతు ధరపై ఏమాత్రం అవగాహన లేక పోవడంతో రైతులు ఆదరబాదరగా అమ్మేసుకుంటూ నష్ట పోతున్నారు. ముఖ్యంగా ఏజెన్సీ మారుమూల మండలాల్లో అక్రమ పత్తి కొనుగోళ్లు అడ్డగోలుగా సాగుతున్నాయి.అయిన పట్టించుకునే వారే కరువవుతున్నారు.



● నార్నూర్ మండలంలోని కిరాణ కొట్టులో జరుపుతున్న పత్తి కొనుగోళ్లు

- జిల్లాలో కిరాణా కొట్లు, రోడ్లపై యథేచ్ఛగా వ్యాపారం
- దళారుల చేతిలో దగా పడుతున్న అన్నదాతలు
- అత్యవసరం పేరిట అమ్మేసుకుంటున్న రైతులు
- 'మామూలు'గానే తీసుకుంటున్న మార్కెటింగ్ అధికారులు

జోరుగా అక్రమ పత్తి కొనుగోళ్లు

ఆదిలాబాద్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ప్రతియేటా జీరో దందా విచ్చలవిడిగా కొనసాగుతున్నా.. అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పత్తి సీజన్ ప్రారంభమై పక్షం రోజులు గడుస్తున్నా.. మార్కెటింగ్ అధికారులు అప్రమత్తమైనట్లు కనిపించడం లేదు. జిల్లాకేంద్రంతో పాటు ఇచ్చోడ, నేరడిగొండ, బోథ్, బజార్‌హత్నూర్, నార్నూర్, బేల, ఉట్నూర్, ఇంద్రవెల్లి, తలమడుగు మండలాల్లో దళారులు మరింతగా రెచ్చిపోతున్నారు. రైతులకు మాయమాటలు చెబుతూ తూకంలో మోసం చేస్తూ భారీగానే దండుకుంటున్నారు. కొన్నిచోట్ల బండరాళ్లతో సైతం పత్తి పంటను కొనుగోలు చేస్తున్న దాఖలాలు కనిపిస్తున్నాయి. రవాణా చార్జీల భారంతో రైతులు కూడా స్థానికంగానే విక్రయించేందుకు ఆసక్తి చూపడం దళారులకు కలిసి వస్తుంది. ఇప్పటికీ కొన్నిచోట్ల ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ప్రారంభంకాక పోవడంతో ఎదురు చూసే ఓపిక లేక రైతులు తక్కువ ధరకే అమ్మేసుకుంటూ తీవ్రంగా నష్టపోతున్నారు. ఇంత జరుగుతున్నా.. మార్కెటింగ్‌శాఖ అధికారులకు ఉలుకుపలుకు అసలు లేకుండానే పోయింది. దళారీలు ఇస్తున్న మాముళ్లతోనే సరిపెట్టుకుంటున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

ధరల్లో కోతలు

రైతుల నుంచి పంట దిగుబడులను కొనుగోలు చేస్తున్న దళారులు కోతలు విధిస్తున్నారు. తూకంలో మోసంతో పాటు నగదు చెల్లింపుల పేరిట కోతలు విధిస్తూ చెల్లిస్తున్నారు. నూటికి రెండు నుంచి మూడు రూపాయలను కట్ చేస్తూ దండుకుంటున్నారు. తేమ, నాణ్యత లేదంటూ అడ్డగోలుగా కొనుగోలు చేస్తున్నారు. ఒక్కో రైతుకే వందల రూపాయల్లో ధరల్లో తేడాలు కనిపిస్తున్నాయి. క్వింటాలు పత్తి మద్దతు ధర రూ.8,110 కాగా ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో రూ.6 వేల నుంచి రూ.7వేల వరకు చెల్లిస్తున్నారు. అలాగే క్వింటాలు సోయలు మద్దతుధర రూ.5,328 కాగా బయట మార్కెట్లో రూ.4వేల నుంచి రూ.4,500 వరకే చెల్లిస్తున్నారు. నగదు, తేమ, నాణ్యత లేదన్న కారణంగా కోతలు విధించడంతో క్వింటాలుకు రూవెయ్యి నుంచి రూ.1,500 వరకు రైతులు నష్టపోతున్నారు. గతంలో వ్యాపారులు, దళారులు రైతుల నుంచి పంట దిగుబడులను కొనుగోలు చేసిననష్టపోయామంటూ పరారైన సందర్భాలు కూడా ఉన్నాయి. మోసపోయిన రైతులు పోలీసులను ఆశ్రయించిన ఫలితం దక్కడం లేదని వాపోతున్నారు.

గ్రామాల్లో దళారుల సంచారం

పత్తి, సోయా పంటలు చేతికి రావడంతో గ్రామాల్లో దళారులు యథేచ్ఛగా సంచరిస్తూ.. పంట దిగుబడులను కొనుగోలు చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా దళారులు కిలో నుంచి క్వింటాలు వరకు పత్తి, సోయాలను కొనుగోలు చేస్తు భారీగా డంప్ చేస్తున్నారు. కిరాణా షాపులతో పాటు రోడ్లపై కొనుగోళ్లను చేస్తున్నారు. ఇదంతా పట్టపగలే జరుగుతున్నా.. అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు. కొన్ని మండలాల్లోనైతే కిరాణా సరుకుల కోసం కూడా పత్తిని విక్రయిస్తున్న పరిస్థితులున్నాయి. అలాగే వస్తు మార్పిడి పద్ధతిలో గోధుమలు, బియ్యం, జొన్నలకు బదులుగా పత్తి, సోయాలను విక్రయిస్తున్నట్లు తెలుస్తుంది. నగదును ఆశ చూపడంతో రైతులు పత్తి, సోయాలను స్థానికంగానే అమ్మేందుకు ఆసక్తి చూపుతున్నారు. అలాగే వానాకాల సీజన్‌లో పెట్టుబడి ఖర్చుల కోసం అప్పులు ఇచ్చి పంట చేతికి రాగానే బలవంతపు కొనుగోళ్లకు దిగుతున్నారు. కాదు కూడదు అంటే నలుగురిలో రైతుల పరువు తీసేందుకు కూడా వెనుకాడడం లేదని తెలుస్తుంది. జీరో వ్యాపారంపై ప్రశ్నించగా యజమానులు లైసెన్స్ ఉందని, ఎవరచ్చినా ఏమీ చేయలేరని తెగేసి చెప్పడం గమనార్హం. జిల్లాకేంద్రంతో పాటు ఆయా మండలాల్లో జోరుగా జీరోదందా సాగుతున్నా అధికారులు అవేమీ పట్టించుకోవడం లేదంటున్నారు.

పెట్టుబడి ఖర్చుల భారం

జిల్లా అంతటా ఒకేసారి పంట దిగుబడులు చేతికి రావడంతో కూలీల కొరత విపరీతంగా

(తరువాయి 6వ పేజీలో....)



ఫిర్యాదుదారుల నుంచి వినతులను స్వీకరిస్తున్న కలెక్టర్

ప్రజా ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి : కలెక్టర్

ఆదిలాబాద్ టౌన్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): ప్రజలు అందించే అర్జీలను త్వరితగతిన పరిష్కరించే దిశగా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి ఫిర్యాదుల విభాగంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన సేకరిస్తున్న వినతులను స్వీకరించి వారి సమస్యలను ఆలకించారు. వాటి పరిష్కారనికి తీసుకోవాల్సిన చర్యలపై అప్పటికప్పుడు సంబంధిత అధికారులతో మాట్లాడి ఆదేశాలు జారీ చేశారు. అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా పరిష్కారం చూపే దిశగా చూడాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. వినతులకు సంబంధించిన వివరాలను ఫిర్యాదుదారులకు తెలియచేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామల దేవి, ఆర్డీవో స్రవంతి, డీఆర్డీవో రవీందర్ రాథోడ్, మున్సిపల్ కమిషనర్ సీవీఎన్ రాజు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

- ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్

ఉట్నూర్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పై క్షేత్ర స్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు పింఛన్‌లు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని దరఖాస్తులు అందజేశారు. ప్రజావాణిలో అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని పీవో అధికారులకు సూచించారు.

ఐటీడీఏలో ప్రత్యేక వైద్య శిబిరం

ఐటీడీఏ ప్రాంగణంలోఅదనపు వైద్యశాఖ అధికారి డాక్టర్ కుడిమెత మనోహర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్ ప్రారంభించారు. ప్రజావాణికి వచ్చే ప్రజలందరికీ వైద్య పరీక్షలు చేయించాలని ఆయన సిబ్బందికి సూచించారు.

నిబంధనలు సడలించి.. మద్దతు ధరతో కొనుగోలు చేయాలి

ఆదిలాబాద్ టౌన్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): పత్తి, సోయా, మొక్కజొన్న విక్రయాల్లో నిబంధనలు సడలించి మద్ధతు ధరతో పంటలను కొనుగోలు చేయాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్, ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి వినతిపత్రం ఇచ్చారు. జిల్లాలో కురిసిన అకాల వర్షాలతో సోయాబీన్ పంట నాణ్యత కొద్దిగా దెబ్బతినడం వల్ల కొనుగోలు చేయడానికి అధికారులు నిరాకరిస్తున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అంతేకాకుండా పంటను విక్రయించేందుకు రైతే రావాలన్న నిబంధనలు ఉండడంతో వృద్ధులు, కొంత మంది మహిళలు రాలేని పరిస్థితి ఉందని, ఇటువంటి సమయంలో వారి కుటుంబీకులకు అవకాశం కల్పించాలని కోరారు. అలాగే పత్తి పంటలో 12 క్వింటాళ్ల వరకు విక్రయించేందుకు అవకాశం ఉండేదని, దాన్ని 7 క్వింటాళ్లకు కుదించడం వల్ల రైతుల నష్టపోతున్నారనన్నారు. కేంద్ర ప్రభుత్వం 12 క్వింటాళ్ల పరిమితికి సన్నద్ధంగా ఉందని, రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడి పరిస్థితులు వివరిస్తూ లేఖ రాస్తే కేంద్ర ప్రభుత్వం ఆమోదిస్తుందని పేర్కొన్నారు. ఈ విషయాలపై రాష్ట్ర మంత్రి తుమ్మల సానుకూలంగా స్పందించిన నేపథ్యంలో త్వరలోనే సమస్యలు పరిష్కారం అవుతాయన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.



మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యేలు

పంట కొనుగోలు దుకాణాల తనిఖీ

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

బోథ్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): సోనాల మండల కేంద్రంలో లైసెన్స్ లేకుండా పంట కొనుగోలు చేస్తున్న దుకాణాలను మండల అధికారులు సోమవారం తనిఖీ చేశారు. అనుమతులు లేకుండా పంట కొనుగోలు అన్న వార్తకు కలెక్టర్ స్పందించి కిందిస్థాయి అధికారులకు ఆదేశాలు రావడంతో తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్ మార్కెట్ కమిటీ కార్యదర్శి విఠల్ ఏవో దేవానాయక్, గ్రామ కార్యదర్శి రమణలు కలిసి తన దుకాణాలను తనిఖీ ఏశారు. రికార్డులను పరిశీలించి, అనుమతులు లేకుండా కొనుగోలు చేస్తే చర్యలు తప్పవని అధికారులు పేర్కొన్నారు.



సోనాలలో తనిఖీ చేస్తున్న తహసీల్దార్, మార్కెట్ కమిటీ కార్యదర్శి, ఏవోలు

ఆదివాసీల పట్ల పోలీసులు నిర్లక్ష్యం వీడాలి

- నిందితులను అరెస్టు చేయాలంటూ ఆదివాసీ గిరిజన సంఘం ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఐటీడీఏ ముందు ధర్నా

ఉట్నూర్, నవంబర్10 (ఆంధ్రజ్యోతి): ఆదివాసీ అమ్మాయిని కులం పేరుతో దూషిస్తూ చిత్ర హింసలు పెట్టి, చంపే ప్రయత్నం చేసిన కాటిపెల్లి విజయ్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, భూమక్కలను అరెస్టు చేయాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూసం సచిన్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయం ముందు తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి ఐటీడీఏ ప్రాజెక్టు అధికారికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పూసం సచిన్ మాట్లాడుతూ జైనథ్ మండలం బెల్లూరికి చెందిన ఆదివాసీ అమ్మాయి గేడంసోనికి అదే గ్రామానికి చెందిన కాటిపెల్లి విజయ్‌రెడ్డి అనే వ్యక్తితో ప్రేమ వివాహం జరిగిందన్నారు. గతనెల 18న కాటిపెల్లి విజయ్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, భూమక్క ముగ్గురు కలిసి 3 రోజుల పాటు ఒక గదిలో బంధించి చిత్రహింసలు పెట్టి కులం పేరుతో దూషించి పురుగుల మందు నోట్లో వేసి చంపేందుకు యత్నించారన్నారు. ఘటన జరిగి 20రోజులు అవుతున్నా పోలీసులు నిందితులను అరెస్టు చేయలేదని విమర్శించారు. కాటిపెల్లి విజయ్‌రెడ్డిది అగ్రకులం, అధికార పార్టీ, డబ్బులు ఉన్నాయని పోలీసులు ఆయన్ని రక్షించే ప్రయత్నం చేస్తున్నారన్న అనుమానాలు ఉన్నాయని అనుమానం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఆత్రంకిష్టన్న, సహాయ కార్యదర్శి సక్కు నేతలు రామకృష్ణ, ధర్మ, మడావి జైతుపటేల్, చిత్రం లింగు, ఉద్దే కిషన్, చంపత్‌రావు, తదితరులు పాల్గొన్నారు.



ఐటీడీఏ ముందు ధర్నా నిర్వహిస్తున్న ఆదివాసీలు

జాతీయ స్థాయిలో రాణించాలి

- డీసీసీబీ చైర్మన్, అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు భోజారెడ్డి
- ఉత్సాహంగా అథ్లెటిక్స్ పోటీలు

ఆదిలాబాద్ టౌన్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): అథ్లెటిక్స్ పోటీల్లో జిల్లా క్రీడాకారులు సత్తా చాటి జాతీయ స్థాయిలోనూ రాణించాలని డీసీసీబీ చైర్మన్, అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అడ్డి భోజారెడ్డి అన్నారు. సోమవారం ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో అస్మిత్ అథ్లెటిక్ లీగ్ పోటీలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులకు పలు సూచనలు చేశారు. జిల్లా స్థాయిలో అండర్-14, అండర్-17 బాలికలకు పరుగు, లాంగ్, హైజంప్, జవెలెన్ త్రో, డిస్కస్ త్రో, షాట్‌పుట్, తదితర విభాగాల్లో పోటీలను నిర్వహించారు. ఇందులో ప్రతిభ కనబర్చిన వారిని రాష్ట్రస్థాయికి ఎంపిక చేస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా డీసీసీబీ చైర్మన్, అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షుడు అడ్డి భోజారెడ్డి మాట్లాడుతూ.. జిల్లా క్రీడాకారులు పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచాలని అన్నారు. బాలికల క్రీడలను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అస్మిత్ పేరుతో క్రీడలు నిర్వహిస్తోందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. అథ్లెటిక్స్ విభాగంలో క్రీడాకారులకు తగు ప్రోత్సాహం అందిస్తూ వారు రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అస్మిత్ లీగ్ రాష్ట్ర అబ్జర్వర్ వినోద్, డీవైఎస్‌ఓ జక్కుల శ్రీనివాస్, అథ్లెటిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పిట్ల రాజేశష్, కోశాధికారి రాకేష్, పీఈటీ సంఘం కార్యదర్శి సాయి, నాయకులు మల్లేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



పోటీలను ప్రారంభిస్తున్న కార్యక్రమ అధ్యక్షుడు అడ్డి భోజారెడ్డి

తెలంగాణ ఆత్మకు అక్షర రూపం ఇచ్చిన మహాకవి అందెశ్రీ

- ఆయన మరణం.. తెలంగాణ సాహిత్య లోకానికి తీరని లోటు
- టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జ్ ఆత్రం సుగుణ
- తెలంగాణ ఉద్యమం సమయంలో ఉట్నూర్‌కు వచ్చిన అందెశ్రీ



వివరాలు 6లో....

ఆదిలాబాద్ తొలి ఎమ్మెల్యేకు ఘన నివాళి

తాంసి, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ తొలి ఎమ్మెల్యే కామ్రేడ్ దాజి శంకర్ 39వ వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఈదుల సావర్ గావ్ గ్రామంలో ప్రతిష్ఠించిన స్తూపం వద్ద కుటుంబ సభ్యులు, జిల్లా, రాష్ట్రస్థాయి సీపీఐ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చి ఘనంగా నివాళులు అర్పించారు. ముందుగా బాజా భజంత్రీలతో దాజీ శంకర్ చిత్రపటంతో గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం స్థానిక స్తూపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి పండ్లు, శాలువాలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రాష్ట్ర స్థాయి నాయకులు సత్యాజి, గంగారాం, విలాస్, అరుగుల ఆశా రెడ్డి, ప్రేమల, దేవరావు, ఉత్తమ్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



దాజీ శంకర్ స్థూపానికి నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

తెలంగాణ ఆత్మకు అక్షర రూపం ఇచ్చిన మహాకవి అందెశ్రీ



అందెశ్రీ చిత్ర పటానికి నివాళి అర్పిస్తున్న సీపీఎం నాయకులు



అందెశ్రీ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్

- ఆయన మరణం.. తెలంగాణ సాహిత్య లోకానికి తీరని లోటు
- టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జీ ఆత్రం సుగుణ
- తెలంగాణ ఉద్యమ సమయంలో ఉట్నూర్ వచ్చిన అందెశ్రీ

ఉట్నూర్/బోథ్/అదిలాబాద్‌టౌన్ నవంబరు 10(ఆంధ్రజ్యోతి): తెలంగాణ కవి, ఉద్యమకారుడు, సాహితీవేత్త అందెశ్రీ మరణం తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటు అని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జీ ఆత్రం సుగుణక్క అన్నారు. సోమవారం ఆయన అకస్మిక మరణ వార్త తీవ్రంగా కలిచి వేసిందని తెలిపారు. తెలంగాణ సాహిత్య లోకం ఒక ప్రగాఢమైన సాహితీవేత్తను, ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి పోయే కవిని కోల్పోయిందని ఆమె పేర్కొన్నారు. జయ జయహే..తెలంగాణ పాట.. ద్వారా తెలంగాణ ఉద్యమానికి నూతన శక్తి, భావోద్వేగం అందించిన అందెశ్రీ కృషి మరువలేనిదని సుగుణక్క అన్నారు. రాష్ట్ర అవతరణలో ఆయన పాత్ర చారిత్రాత్మకమైందని గుర్తు చేశారు. ఆయన ఆత్మకుశాంతి చేకూరాలని కోరుతూ కుటుంబ సభ్యులకు ఆమె ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇదిలా ఉండగా ఏజెన్సీ ప్రాంతానికి చెందిన ఉట్నూర్‌కు చెందిన రిటైర్డ్ ఈఈ రాథోడ్ భీంరావ్, కవులు కళాకారులు మోహన్‌నాయక్, డాక్టర్ మేస్రం మనోహర్, డాక్టర్ ఇందల్‌సింగ్, బంకట్‌లాల్, శ్రవణ్‌రాథోడ్, కట్ట లక్ష్మణచారి, మరసుకోల తిరుపతి, మరసుకోలా సరస్వతి, గోవింద్‌రావు, రాథోడ్‌శంకర్, గోడం ఆశీష్‌లు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమంలో ఉట్నూర్ వచ్చిన అందెశ్రీ

2012లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం జరుగుతుండగా మండలంలోని లక్కారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన మేధావుల సమావేశానికి ప్రముఖ రచయిత అందెశ్రీ హాజరయ్యారని, ఆనాటి రోజులను మాజీ సర్పంచ్, కళాకారులు మరుసుకోల తిరుపతి, ఉట్నూర్ సాహితీవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు రచయిత గోపగాని రవీందర్ గుర్తు చేసుకున్నారు. జల్ జంగల్ జమీన్ కోసం ఆదివాసులు హక్కుల సాధన కోసం పోరాడిన కొమురంభీం వీరమరణం పొందిన ఉమ్మడి జిల్లాలోని జోడేఘాట్‌ను సందర్శించిన అనంతరం అదే రోజు మండలంలోని లక్కారంలో మేధావుల సమావేశానికి హాజరై ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించుకుంటేనే తెలంగాణ ప్రజల కష్టాలు తీరుతాయని ఆయన అన్నారని నాటి రోజులను కవులు మేధావులు గుర్తు చేసుకుంటున్నారు. ఆయన మరణం సాహితి ప్రపంచానికి తీరని లోటు అని అన్నారు.

స్వర్గీయ కవి అందెశ్రీకి ఘన నివాళి

బోథ్‌లో వందేమాతరం గీతం రచయిత స్వర్గీయ అందెశ్రీకి సోమవారం మండలంలోని వాగ్దేవి జూనియర్ కళాశాల చెందిన ప్రిన్సిపాల్ శ్రీనివాస్ అధ్యాపకుడు విద్యార్థులు ఘననివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర గేయ రచయిత రాసిన గీతం తరతరాలకు మరిచి పోలేనిదిగా ఉందన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన పాత్ర ఎంతగానో ఉందన్నారు. కార్యక్రమంలో మౌనం పాటించి నివాళులర్పించారు.

ప్రజా కవి అందెశ్రీ మరణం తీరని లోటు

ఆదిలాబాద్‌టౌన్‌లో ప్రజా కవి అందెశ్రీ అకాల మరణం తెలంగాణ రాష్ట్రానికి, ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సీపీఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ అన్నారు. ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ... సీపీఎం పార్టీ కార్యాలయంలో సంతాప సభ జరిపారు. ఈ సందర్భంగా దర్శనాల మల్లేష్ మాట్లాడుతూ.... తెలంగాణ అధికారిక గీతాన్ని రాసిన అందె శ్రీ చిరస్థాయిగా ప్రజల గుండెల్లో జీవించి ఉంటారన్నారు. బడికి పోయి అక్షరాలు నేర్వని ఆయన సమాజం అనే బడిలో అక్షరాలు నేర్చి వాటిని ఆయుధాలుగా మలిచారన్నారు. కాకతీయ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందడంతో పాటు... అనేక అవార్డులు పొందిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకుడు బండి దత్త్రాత్రి, రైతు నాయకులు లోకరీ పోశెట్టి, ఆర్.మంజుల, ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లంక జమున, కోవే శకుంతల, పొచ్చక్క పాల్గొన్నారు.

దళారీ.. గద్దలు

(5వ పేజీ తరువాయి...)



నార్నూర్‌లో పత్తి ముల్లెలను తూకం వేస్తున్న దళారులు

ఏర్పడుతుంది. అధిక కూలీని చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నదాతలు పేర్కొంటున్నారు. దీంతో పెట్టుబడి ఖర్చుల భారం పెరిగిపోతుంది. మార్కెట్లో అప్పు పుట్టక పోవడంతో కొంత మంది రైతులు పెట్టుబడి ఖర్చుల కోసం పంట దిగుబడులను అమ్మేసుకుంటున్నారు. కొంత పంటను అమ్ముకుని కూలీలకు నగదును చెల్లిస్తున్నారు. అలాగే కుటుంబ పరిస్థితులు, వైద్యం కోసం అత్యవసరాలను తీర్చుకునేందుకు పంటను అమ్ముకోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. రైతుల అత్యవసరాలు దళారులకు కలిసి రావడంతో దర్జాగా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. నగదును చెల్లిస్తామన్న ఒకే ఒక సాకుతో దళారుల వద్దకు రైతులు పరుగులు తీస్తున్నారు. పంట చేతికి వచ్చిన చేతిలో చిల్లిగవ్వ లేక పోవడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నెల వారీగా 'మామూళ్లు'

జిల్లా కేంద్రంతో పాటు వివిధ మండలాల్లో కొనసాగుతున్న జీరో దందాతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నా.. మార్కెటింగ్ అధికారులు మాత్రం నెలవారీ మామూళ్లతోనే సరిపెట్టుకుంటున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. దళారులు నేరుగా అధికారులతో సంబంధాలు పెట్టుకుంటూ దోపిడీ దందాకు ఎగబడుతున్నారు. ఒక్కో ప్రైవేట్ వ్యాపారి నెలకు రూ.2వేల నుంచి రూ.5వేల వరకు చెల్లిస్తున్నట్లు తెలుస్తుంది. జిల్లావ్యాప్తంగా వంద మందికి పైగా దళారులు ఉన్నట్లు సమాచారం. ఈ లెక్కన నెలకు లక్షల్లోనే కొంత మంది అధికారులకు ముడుపులు ముడుతున్నట్లు తెలుస్తుంది. జీరో వ్యాపారం దందతో కొందరు అధికార పార్టీ నేతలకు సంబంధం ఉండడంతో అధికారులు కూడా అడిగేందుకు జంకుతున్నట్లు తెలుస్తోంది.

రైతు సమస్యలపై పట్టింపేదీ..?



మాట్లాడుతున్న మాజీమంత్రి జోగురామన్న

ఆదిలాబాద్ టౌన్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : సోయా పంట కొనుగోళ్లలో వేలి ముద్ర నిబంధనలు తొలగించి... గతంలో మాదిరిగా ఓటీపీ విధానాన్ని అమలు చేయాలని, రైతులకు మేలు చేసేలా నిబంధనలు సడలించాలని మాజీమంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జోగురామన్న డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని పలు అంశాలపై చర్చించారు. రైతులపై కనీస చిత్తశుద్ధి లేని ఆదిలాబాద్ ఎంపీ, ఎమ్మెల్యేలు అనవసర రాద్ధాంతం చేస్తూ అన్నదాతలను పక్కదారి పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని, కేంద్రం పరిధిలోని ఫసల్ బీమా యోజన గురించి కలెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వడం దేనికి నిదర్శనమని ప్రశ్నించారు. తేమ నిబంధనల గురించి కేంద్రంపై ఒత్తిడి తీసుకురాకుండా, ఎంఎస్‌పీ సూత్రాలకు అనుగుణంగా కొనుగోలు జరిపేలా శ్రద్ధ వహించకుండా రైతులపై కపట ప్రేమను ప్రదర్శిస్తున్నారని అన్నారు. ఫసల్ బీమా యోజన గడువు పూర్తయిన తర్వాత ప్రస్తుతం రాద్ధాంతం చేస్తే ఫలితం ఏంటన్న ఆయన... పథకం ప్రీమియం తామే కడతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీపై ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో అలాల్ అజయ్, ఇజ్జగిరి నారాయణ,గండ్రత్ రమేష్, రాజన్న, గంగయ్య, స్వరూప రాణి, ధమ్మా పాల్ పాల్గొన్నారు.

అంగడి బజార్‌ను ఐబీ గ్రౌండ్‌లో

మార్చాలని కలెక్టర్‌కు వినతిపత్రం



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న జాదవ్ మహేందర్

నేరడిగొండ, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ప్రజలకు ఏర్పడుతున్న పలు సమస్యలను సోమవారం గిరిజన లంబాడిల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు మహేందర్ జాదవ్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో పాలనాధికారికి మెమోరండం ఇవ్వడం జరిగింది. ప్రతి శనివారం వారసంత నడి రోడ్డుపై నిర్వహిస్తున్న సందర్భంలో అత్యవసర పరిస్థితులలో ప్రజా రావాణ సతమతమం అవుతున్న దృష్ట్యా సంవత్సరాల తరబడిగా ఇదే తంతు జరుగుతుంది. ప్రతి సందర్భంలో ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన పట్టించుకోవడం లేదని ఇప్పటికైనా స్పందించి వారసంతను ఇంకో స్థలానికి ఐబీ గ్రౌండ్‌కు మార్చాలని వెంటనే ఆధార్ సెంటర్‌ని ప్రారంభించాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రాత్రి డాక్టర్ లేనందున అత్యవసర పరిస్థితులలో గిరిజన ఆదివాసులకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని డాక్టర్‌ను ఉండే విధంగా ఆదేశాలు జారీ చేయాలని పాలు డిమాండ్లతో పలు సమస్యలతో పాలన అధికారికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు. తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బాసటగా నిలుస్తున్న ప్రజలు



బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్న కాంగ్రెస్ పార్టీనాయకులు

బోథ్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని మరలపెల్లి గ్రామానికి చెందిన ఇందూరి మల్లేష్ అనే వ్యక్తికి చెందిన ఇళ్లు ఆదివారం దగ్ధమైంది. విషయం తెలుసుకున్న ప్రజలు నిరుపేద కుటుంబానికి బాసటగా నిలిచేందుకు ముందుకు వచ్చారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ బోథ్ ఇన్‌చార్జీ ఆడే గజేందర్ ఆత్మబ్లాక్ చైర్మన్ జి.రాజుయాదవ్ ఆర్థిక సాయం అందించడంతో పాటు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అంతేకాక ప్రాథమిక ఉపాధ్యాయులు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పదివేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. అంతేకాక ఆదిలాబాద్‌కు చెందిన దోమకొండ సాగర్ రాయిపల్లి రమేష్ బ్రహ్మణ ఉద్యోగ సంఘం నాయకులు ప్రిన్సిపాల్ జాదవ్ బలిరాంలు ఆర్థిక చేయూతనిచ్చారు. అంతేకాక విషయం తెలుసుకున్న ఎంపీడీఓ రమేష్, ఎంపీవో రాజుతో పాటు రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు మిథున్‌ను సందర్శించి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరుకి ఇచ్చారు.

పంటలకు నష్టపరిహారం చెల్లించాలి

ఆదిలాబాద్ టౌన్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : భారీ వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా నిలవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానందం డిమాండ్ చేశారు. రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ సోమవారం బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరిన నేతలు.... కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టి నినాదాలు చేశారు. ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానందం మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. వారి కష్టాలు ప్రభుత్వానికి కనిపించడం లేదని, ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. రైతు భరోసా సైతం విడుదల చేయకపోవడంతో పెట్టుబడికి ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రైతులకు పరిహారం చెల్లించడంతో పాటు హామీలను అమలు చేయాలని, లేనిపక్షంలో పార్టీ తరఫున పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ధర్నాలో నాయకులు విజయ్ బోయర్, వేద వ్యాస్, రాందాస్ నాక్లే, దయకర్ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా

ఆదిలాబాద్ టౌన్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : మధ్యాహ్న భోజన పథకం కింద విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్న కార్మికులు అన్యాయం చేసేలా పథకాన్ని ప్రైవేట్ వ్యక్తులు, స్వచ్ఛంద సంస్థలకు అప్పగించే ఆలోచనను వెంటనే విరమించుకోవాలని ఏఐటీయూసీ రాష్ట్ర కమిటీ సభ్యులు కుంటాల రాములు అన్నారు. తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికుల పెండింగ్ వేతనాలు, బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సీతమ్మ, ఆశమ్మ, యశ్వంత్రావు, లక్ష్మీ, ఇస్రు, గంగయ్య, రేఖాబాయి పాల్గొన్నారు.

నీటి గుంతల నిర్మాణానికి స్థల పరిశీలన

బోథ్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): సోనాల మండలంలోని పార్డీ (బి) గ్రామంలో సామూహిక నీటిగుంట నిర్మాణానికి సోమవారం ఎంపీడీవో మహేందర్ స్థలాన్ని పరిశీలించారు. నీటి వృథాను అరికట్టినట్లయితే భూగర్భజలాలు పెరుగుతాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆయన వెంట మండల స్థాయి అధికారులున్నారు.

భజ గోవిందం గ్రంథ ఆవిష్కరణ

ఆదిలాబాద్ టౌన్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని శ్రీ రామచంద్ర గోపాల కృష్ణ మఠంలో ఈనెల 16వ తేదీన శ్రీ శంకర్ విరచిత భజ గోవిందం తెలుగు అనువాద గ్రంథ ఆవిష్కరణ మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు గురుదాస్ మెట్పల్లి శంకరయ్య తెలిపారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని కార్యక్రమ వివరాలను వెల్లడించారు. శ్రీ కృష్ణానంద స్వామి అమృతవాణితో ఆధ్యాత్మిక ఉపన్యాసం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

గాలికుంటు నివారణ టీకాలు వేయించండి

నేరడిగొండ, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): పాడి రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని మండల పశువైద్యాధికారి రాథోడ్ జీవన్ సూచించారు. నేరడిగొండ మండలంలోని లఖంపూర్ గ్రామంలో సోమవారం ఉచిత సామూహిక గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించారు. పశువుల పాకలను శుభ్రంగా ఉంచుకోవాలని, జీవాలకు స్వచ్ఛమైన తాగునీరు, మేత అందించాలన్నారు. ఇందులో మండల పశు వైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

సోయా కొనుగోళ్ల నిలిపివేత

భీంపూర్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం భీంపూర్‌లో సోయా కొనుగోలు నేటినుంచి కొన్ని కారణాల వల్ల తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు కొనుగోలు కేంద్రం ఇన్‌చార్జి కేశవ్ ఒక ప్రకటనలో తెలిపారు. తిరిగి కొనుగోలు తేదిలను ప్రకటించే వరకు రైతులు సోయా పంటలను అమ్మకానికి కేంద్రం వద్దకి తీసుకురావొద్దని సూచించారు.

ఐజేయూ నూతన కార్యవర్గానికి సన్మానం

ఆదిలాబాద్‌టౌన్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకమైనదని టీఎన్జీవోస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.నవీన్ కుమార్ అన్నారు.ఇటీవల తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్) ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్‌గా మాదస్తు రాజేశ్వర్, కోకన్వీనర్‌గా ఎన్నికైన నూకల దేవేందర్‌ల సన్మాన కార్యక్రమాన్ని టీఎన్జీఓ సంఘ భవనంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కె.శివకుమార్, టీఎన్జీఓ మాజీ అధ్యక్షుడు నంద అశోక్, యూనియన్ సభ్యులు గోపి, రాజేశ్వర్, టీఎన్జీఓ రూరల్ అధ్యక్షుడు అసురీ ప్రవీణ్, అర్బన్ కార్యదర్శి అరుణ్ కుమార్, శ్రీనివాస్, గజిటెడ్ అధికారులు సంఘ ఉపాధ్యక్షుడు అనీల్, కార్యవర్గ సభ్యులు రమేష్, నరేష్ పాల్గొన్నారు.

నూతన మండలంలో 24 ఇళ్లు మంజూరు చేశాం

బోథ్‌నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): నూతనంగా ఏర్పాటైన సోనాల మండలంలో 24 ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీ ఆడేగజేందర్ కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ విచార విభాగ్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ తులఅరుణ్‌కుమార్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డుగం గారెడ్డిలు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చంటి,గాజులపోతన్న, చర్లపల్లి అనిల్,చెట్ల ఉమేష్, భక్తుల రమేష్ తదితరులున్నారు.

బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి



నిరసన తెలుపుతున్న బాధితులు, గ్రామస్థులు

బజార్‌హత్నూర్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): దినమంతా కాయా కష్టం చేసి తిరిగి ఇంటికి వెళుతున్న సమయంలో అతివేగం.. నిర్లక్ష్యం కారు రూపంలో ఓ తల్లి నిండు ప్రాణాన్ని బలి తీసుకున్న సంఘటన ఆదివారం రాత్రి జరిగింది. ఈ దుర్ఘటనకు కారకులైన వారికి శిక్ష పడాలంటూ బంధువులు, గ్రామమంతా కలిసి కారకుడైనా ఇంటి ముందు నిరసన, మృతదేహంతో సోమవారం రోడ్డుపై బైఠాయించారు. వివరాల్లోకి వెళితే ఆదివారం రాత్రి రోడ్డు ప్రమాదంలో ఎడ్లబండికి కారు ఢీకొని చెవుల రత్న (43) మృతి చెందగా ఆగ్రహంతో సోమవారం బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని నిరసనను వ్యక్తం చేశారు. మృతి కారకుడైన వారి ఇంటిని బాధితులు, గ్రామస్థులు రెండు గంటల ముట్టడి చేశారు. విషయం తెలుసుకు పోలీసులు బాధితులతో మాట్లాడి సముదాయించే ప్రయత్నం చేశారు. అనంతరం ఆదిలాబాద్ నుంచి మృతదేహం వస్తున్న సమాచారం తెలుసుకున్న బాధితులు ఆర్‌అండ్‌బీ ప్రధాన రహదారిపై శవంతో ఉన్న వాహనాన్ని అడ్డుకుని రెండు గంటల పాటు బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్థులు మాట్లాడుతూ రెక్కడితేగాని డొక్కాడని కుటుంబం వ్యవసాయ పనులు ముగించుకుని వస్తున్న క్రమంలో నిర్లక్ష్యం కారణంగా కారుతో ఢీకొట్టి మృతి చెందిన కుటుంబానికి న్యాయం చేయాలని, మృతి కారకుడైన తర్డపు ప్రదీప్‌ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దీంతో విషయం తెలుసుకున్న డీఎస్పీ జీవన్‌రెడ్డి, ఇచ్చోడ సీఐ బండారి రాజులతో పాటు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని బాధితులతో మాట్లాడారు. మృతికి కారకుడైన వ్యక్తికి కఠిన శిక్ష విధించి బాధిత కుటుంబానికి న్యాయం చేసేలా చూస్తామని హామీ ఇవ్వడంతో గొడవ సద్దుమణిగింది. కుటుంబ సభ్యుల అర్థనాదాలతో అంత్యక్రియలు పూర్తయ్యాయి.

చలో ఉట్నూర్ సభను విజయవంతం చేయండి



ఇచ్చోడ గోడప్రతులను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఇచ్చోడ, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): చట్టబద్ధత లేని లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలన్న డిమాండ్‌తో ఈనెల 23న తలపెట్టిన చలో ఉట్నూర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని తుడుందెబ్బ నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం ఇచ్చోడ మండల కేంద్రంలో సభకు సంబంధించిన గోడప్రతులను అవిష్కరించారు. ఈ సందర్భంగా తుడుందెబ్బ నాయకలు పలువురు మాట్లాడుతూ.. ఆదివాసీ బచావో.. లంబాడా హటావో అనే ప్రధాన నినాదంతో గత 30 ఏళ్లగా పోరాటం చేస్తున్నా.. ఆదివాసి నాయకులు వలస వచ్చిన ఎస్టీ జాబితా నుంచి తొలగించాలనే ఏకైక డిమాండ్‌తో ధర్మయుద్ధం పేరిట ఆదివాసీల భారీ బహిరంగ సభకు అన్ని ఆదివాసిల సంఘాల నాయకులు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి కొడప నగేష్, ఆదివాసి సేన జిల్లా అధ్యక్షుడు రాయిసిడం జంగు, బిరుద్‌గోండ్ తోటి సంఘం జిల్లా అధ్యక్షుడు నైతం శేఖర్, బోథ్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆత్రం మహేందర్, నాయకులు కొట్రాక్ గణేష్, కేశవ్, మురళీ, విఠల్, పవన్, నాగోరావ్, చిత్రు, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల విద్యార్థుల కోసం ప్రత్యేక ఆధార్ కేంద్రం



ఆధార్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్

తలమడుగు, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): తలమడుగు పాఠశాల విద్యార్థుల కోసం ప్రత్యేక ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తహసీల్దార్ రాజమోహన్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంఆర్‌సీ కలెక్టర్ ఆదేశాల మేరకు ఇంటిగ్రేటెడ్ ఆధార్ అప్డేషన్ క్యాంప్ ఏర్పాటు చేశామన్నారు. ఈ క్యాంపులో పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బర్త్ సర్టిఫికెట్, రెసిడెన్స్ సర్టిఫికెట్, బయోమెట్రిక్ అప్‌డేట్ తదితర వాటిని ఒకే కేంద్రంలో ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని తహసీల్దార్ రాజ్‌మోహన్ ప్రారంభించారు. మండల విద్యాధికారి జి.వెంకట్‌రావు సమన్వయం చేశారు. ఈ సేవా కేంద్రం వారు, ఆధార్‌కేంద్రం వారు, ఎంఆర్‌సీ సిబ్బంది ప్రకాష్, సాగర్ పాల్గొన్నారు. ఈ క్యాంపు రెండు రోజుల పాటు కొనసాగనుందన్నారు.

సంపూర్ణ అక్షరాస్యత మహిళా సంఘాలతోనే సాధ్యం

● ఐకేపీ ఏపీఎం చంద్రశేఖర్

తలమడుగు, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): సంపూర్ణ అక్షరాస్యత మహిళా సంఘాలతో సాధ్యమని ఐకేపీ ఏపీఎం చంద్రశేఖర్ కోరారు. సోమవారం మండల కేంద్రంలోని వసుంధర మండల సమైక్య కార్యాలయంలో బంగాళా సభ్యులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ప్రతీ ఒక్కరికి అక్షరాస్యతను నేర్పించేందుకు ప్రభుత్వం ఉల్లాస్ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఈ పథకం ద్వారా ప్రతి మహిళకు చదవడం రాయడం నేర్చుకోవాలని కోరారు. ముఖ్యంగా మహిళ సంఘాల సభ్యులకు మహిళలకు వయసుతో నిమిత్తం లేకుండా ప్రతీ ఒక్కరు చదువుకోవాలని ప్రతి మహిళ చదువుకోవడంవల్ల సంఘాల లావాదేవీలను ఎప్పటికప్పుడు చూసుకునే అవకాశం కలుగుతుంది. అదేవిధంగా మహిళ సంఘాల బోలోపేతంకోసం ప్రభుత్వం కల్పిస్తున్న సబ్సిడీ రుణాల సద్వినియోగపర్చుకోవాలను కోరారు. ఇప్పటికే మహిళలకు మండలంలో దాదాపు 600పెరటికోళ్ల పెంపకం కింద కోళ్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. సంఘాల ద్వారా తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లిస్తే మిగతా సంఘాలకు రుణాలను అందించే అవకాశం కలుగుతుందన్నారు. ఇందులో డీపీఎం రమాకాంత. శోభరాణి సీసీలు స్వామి ఐకేపీ సిబంది తదితరులు పాల్గొన్నారు.

వృద్ధురాలికి ఆర్థిక సహాయం

భీంపూర్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని గోమూత్రి గ్రామానికి చెందిన పుంద్రు ఉషాబాయి అనేవృద్ధురాలి ఇంటిపై కప్పు కూలిపోయింది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకుడు గుర్ల నరేందర్ యాదవ్ సోమవారం ఆమె ఇంటికి వెళ్లి ఆర్థిక సహాయం అందజేశారు. ఆయనతో గ్రామస్థులు గుర్ల శేఖర్, ప్రశాంత్, గజానన్ తదితరులు ఉన్నారు.

అక్రమ కలప పట్టివేత

సిరికొండ, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): సిరికొండ మండల కేంద్రంలోని ఓ ఇంటి ఆవరణలో అక్రమంగా నిల్వ చేసిన టేకు కలపను అటవీశాఖ అధికారులు సోమవారం సాయంత్రం స్వాధీనం చేసుకున్నారు. ముందస్తు సమాచారం మేరకు సిరి కొండ అటవీ సెక్షన్ అధికారి చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఓ ఇంటి ఆవరణలో అక్రమంగా నిల్వ ఉన్న రూ. 8 వేలు విలువ గల టేకు కలపను స్వాధీనం చేసుకుని అటవీశాఖ కార్యాలయానికి తరలించినట్లు చంద్రారెడ్డి తెలిపారు. ఇందులో బీట్ అధికారులు ఆడే సంతోష్, భీంజీ, బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

దగ్ధమైన ఇంటిని పరిశీలించిన ఎంపీడీవో

బోథ్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మరలపల్లి గ్రామంలో ఆదివారం కాలిపోయిన ఇంటిని సోమవారం ఎంపీడీవో రమేష్‌తో పాటు పలు అధికారులు పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్లు మంజూరు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామని అందోళన చెందవద్దన్నారు.

నేడు జాతీయ విద్యా దినోత్సవం

ముథోల్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): దేశ వ్యాప్తంగా నేడు జాతీయ విద్యా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించబడింది. భారతదేశపు తొలి విద్యామంత్రి, గొప్పస్వాతంత్ర్య సమరయోధుడు, ప్రసిద్ధ విద్యావేత్త మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం నవంబరు 11న ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. విద్యకు ఆయన చేసిన సేవలు భారత విద్యా రంగానికి కొత్త దారిచూపాయి. మౌలానా అబుల్ కలాం ఆజాద్ విశ్వసించిన దార్శనికత ప్రకారం- విద్య అనేది వ్యక్తిని మాత్రమే కాదు. సమాజాన్ని కూడా మార్చగల శక్తి ఆయన విద్యను మానవ విముక్తికి మార్గదర్శంగా చూశారు. స్వతంత్ర భారత దేశంలో విద్యా విస్తరణకు ఆయనే బలమైన పునాది వేశారు. ఆయన స్ఫూర్తితోనే విశ్వ విద్యాలయ గ్రాంట్ కమిషన్ (యూజీసీ), ఐఐటీలు వంటి జాతీయ స్థాయి విద్యా సంస్థలు స్థాపించబడ్డాయి. విద్యతోనే సమాజా భివృద్ధి అనే నినాదంతో విద్యార్థులు పట్టణ వీధుల్లో అవగాహన ర్యాలీ నిర్వహిస్తారు.

ఎప్పటి నుంచి జరుపుకుంటున్నారంటే

భారత దేశ మొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ పుట్టిన రోజును జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుకోవాలని 2008లో అప్పటి మానవ వనరుల అభివృద్ధి శాఖ ప్రకటించింది.

విద్యా శాఖ కోసం ఆయన చేసిన కృషి

ఆజాద్ తన పదివి కాలంలో బాలిక, గ్రామీణ విద్య కోసం ఎంతగానో కృషి చేశారు. ఆయన సెంట్రల్ అడ్వైజరీ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ చైర్మన్‌గా ఉన్నప్పుడు వయోజన అక్షరాస్యత, సార్వత్రిక ప్రాథమిక విద్య, 14 సంవత్సరాలలోపు ఉన్న బాల బాలికలందరికీ నిర్బంధ ఉచిత విద్య, వృత్తిపరమైన శిక్షణ వంటి వైవిధ్య భరితమైన విధానాలతో విద్యాశాఖ కోసం తన వంతు కృషిచేశారు.జిల్లాలో3,133 మందిని వయోజన విద్యకు ఎంపిక చేసినట్లు జిల్లా ఉల్లాస్ వయోజన విద్య ఏపీవో తిరుపతి రావు తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం జిల్లాలో సుమారు 1,46,479 నిరక్షరాస్యులకు గాను మొదటగా జిల్లాలో 15 సంవత్సరాల నుంచి 50 సంవత్సరాల వరకు ఉన్న వారిలో వయోజన విద్యకై 31,333 మందిని ఎంపిక చేసి ఉల్లాస్ యాప్‌లో వివరాలను పొందుపరిచినట్లు తెలిపారు. వీరికి మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులలో గుర్తించి స్వయం సహాయక సంఘాల సభ్యుల నుంచి నిరక్షరాస్యులను గుర్తించి అందులోనే అక్షరాస్యులైన ఒకరిని వాలంటరీగా నియమించడం జరిగింద న్నారు.

ఉల్లాస్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం

ఉల్లాస్ కార్యక్రమం లక్ష్యం ప్రతి భారతీయుడు చదవగలగాలి. రాయగలగాలి. అర్థం చేసుకోగలగాలి. అక్షరాస్యత సాధన, జీవన నైపుణ్యాల అభివృద్ధి, డిజిటల్ విద్య ప్రోత్సాహం, సామాజిక అవగాహన, స్వావలంబన వంటి లక్ష్యంతో ముందుకెళ్తుంది. కార్యక్రమంపై ఎస్‌ఈఆర్‌పీకు సంబంధించిన వీవోఏలు, ఓబీలకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం కూడా చేపట్టారు.

ఢిల్లీ బాంబు పేలుడు ఘటనతో

హైఅలర్ట్



బందోబస్తును పర్యవేక్షిస్తున్న టౌన్ సీఐ

భైంసా, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ఢిల్లీలో సోమవారం సాయంత్రం చోటు చేసుకున్న బాంబు పేలుళ్లఘటన నేపథ్యంలో జిల్లాలోని పోలీసు అధికార యంత్రాంగం అప్రమత్తమయింది. ఎస్పీ జానకీషర్మిల ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసుశాఖ హైఅలర్ట్ అయింది. జిల్లాలోని ప్రధాన ప్రాంతాల్లో పోలీసులు తనిఖీలు చేపట్టారు. నిర్మల్, భైంసా బస్టాండ్‌లతో పాటు బాసర రైల్వేస్టేషన్ ప్రాంతాల్లో పోలీసులు బందోబస్తు చర్యలు చేపట్టారు. ఎస్పీ జానకీషర్మిల ఆదేశాల మేరకు సోమవారం రాత్రి భైంసాలో టౌన్ సీఐ గోపినాథ్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు చర్యలు చేపట్టారు. పలు ప్రాంతాల్లో పోలీసు పికెట్లను ఏర్పాటు చేశారు.

కనులపండువగా లక్ష్మీనారాయణ స్వామి జాతర

- జైనథ్‌లో పెద్దరథంపై శ్రీమన్నారాయణుడి ఊరేగింపు
- భక్తిశ్రద్ధలతో సాగిన రథయాత్ర
- అశేష జనవాహిని మధ్య పూజలు



జైనథ్‌లో రథానికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు



లక్ష్మీనారాయణ స్వామి రథోత్సవం

జైనథ్, నవంబర్10 (ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీనారాయణ స్వామి బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. సోమవారం శ్రీలక్ష్మీనారాయణ స్వామిని పెద్దరథోత్సవంపై మేళతాళాల మధ్య అశేష జనవాహిని మధ్య పెద్ద రథంపై ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకు ముందు ఆలయాన్ని రంగు రంగుల పూలతో పాటు వివిధ రంగులతో కూడిన విద్యుత్ బల్బులతో అలంకరించారు. ఈ సందర్భంగా శ్రీలక్ష్మీనారాయణ స్వామికి వేద మంత్రాల మధ్య అభిషేక హోమం నిర్వహించారు. స్వామి వారిని పట్టు వస్త్రాలతో పాటు బంగారం, వెండి ఆభరణాలతో అలంకరించి ఆలయం చుట్టూ పల్లకిలో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం స్వామివారిని శేషవాహిని గజవాహిని, అశ్వ వాహిని, హనుమంత్‌వాహిని, గరుడ వాహినిలతో కూడిన పెద్ద రథంపై ప్రతిష్ఠ రథానికి హోమంతో కూడిన ప్రత్యేక పూజలు నిర్వహించారు. డప్పులు భాజా, మేళ తాళాలు, భజనలు, మహిళలు కోలాటాల మధ్య శ్రీమన్నరాయుడిని జైనత్ గ్రామం పలు వీధుల గుండా స్థానిక హనుమాన్ ఆలయం వరకు భారీ రథ పాదయాత్ర కన్నుల పండువగా కొసాగింది. జైనథ్‌లో అంగరంగ వైభవంగా కొనసాగిన పెద్ద రథోత్సవ మహోత్సవ కార్యక్రమానికి భారీ సంఖ్యలో మహిళ భక్తులు ప్రజలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఆదిలాబాద్ ఎంపీ గోడంనగేష్, రాష్ట్ర మాజీ మంత్రి జోగురామన్న, డీసీసీబీ బ్యాంక్ చైర్మన్ అడ్డిభోజారెడ్డి, జైనథ్ లక్ష్మీనారాయణ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ అడ్డిరూకేష్‌రెడ్డి, జైనథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి అశోక్‌రెడ్డి, ఆలయ ఈఓ చంద్రశేఖర్‌లతో పాటు తెలంగాణ మరియు మహారాష్ట్రల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్ ప్లాట్ నెం 14A, సౌత్ ఫేజ్,ఇండస్ట్రియల్ ఎస్టేట్ గిండి,చెన్నై-600032.
నిర్వాహక కార్యాలయం: 6వ అంతస్తు(లెవల్2),భవనం సంఖ్య 02,ఔరం క్యూ పార్క్, జనరల్4/1,TTC, థానే బేలాపూర్ రోడ్,ఘన్సోలి,నవీ ముంబై-400710.

గోల్డ్ వేలం మరియు ఇన్విటేషన్ నోటీసు

ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు గోల్డ్ ఆభరణాలు హామీ పై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL) నుండి పొందిన రుణముల యొక్క బకాయిలను తిరిగి చెల్లించవలసినదిగా నోటీసులు పంపడం జరిగినది. కానీ వారు తమ బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. ఈ హామీ పెట్టిన బంగారం ఆభరణాల యొక్క వేలం పాటను మేము దిగువ తెలిపిన తేదిన వేలం చేస్తాము. ఈ వేలములో కంపెనీకి రావలసిన సొమ్ము కన్నా ఎక్కువ సొమ్ము వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీతకు చెల్లించటం జరుగుతుంది. తక్కువ వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీత నుండి చట్టపరమైన చర్యలు ద్వారా వసూలు చేయడం జరుగుతుంది. SFL ఈ క్రింది ఖాతాలలో వేటినైనా వేలం నుండి తొలగించుటానికి మరియు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం తేదిని మార్చడానికి అధికారం కలిగి ఉంటుంది.

వేలం తేది: 22-11-2025, వేలం చిరునామా : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,ఇంటి.నం.5-7-100/5, 1 వ అంతస్తు,అప్పలనర్సయ్య కాంప్లెక్స్, నిర్మల్ - 504106,నిర్మల్ జిల్లా,తెలంగాణ

Loan A/C No	Customer Name	Loan A/C No	Customer Name
NIRMLPJ2502060012	LINGAVVA MEESALA	NIRMLPJ2505130010	PITLA PRABHAS
NIRMLPJ2505060003	POLICE SUREKHA	NIRMLPJ2505130003	MARIPEDDA LASUM BAI
NIRMLPJ2505070008	SHAIK MEHARUNNISA	CDBHSPJ2505140016	BAYOLLA NAGARAJ
NIRMLPJ2505080002	LATEEFA BEGUM	NIRMLPJ2505160010	BODHASU ANU
NIRMLPJ2505080003	ATTARI LAXMAN	NIRMLPJ2505210009	AADMOOLA CHANDRAKALA
NIRMLPJ2505090018	NARAYANA MANDA	NIRMLPJ2505240014	KONDAJI PRAVEEN
NIRMLPJ2505090014	NAVID ALI	NIRMLPJ2505280004	NAAMPELLY MARUTHI
CDBHSPJ2505100009	RAJU KATTA	NIRMLPJ2505290003	VISHNU MALLIKARJUN PYATA
NIRMLPJ2505120014	EPPA SAVITHA	NIRMLPJ2505290004	VISHNU MALLIKARJUN PYATA
NIRMLPJ2505120003	ELASARAM SRILATHA		
NIRMLPJ2505130015	RAVI KUMAR NAMPELLY		

వేలం తేది: 22-11-2025, వేలం చిరునామా : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,ఇంటి.నం. 7-8-127, దేవిరోడ్,దేవిమాతఆలయంప్రక్కన,నిజామాబాద్, జిల్లా,నిజామాబాద్-503001,తెలంగాణ

Loan A/C No	Customer Name	Loan A/C No	Customer Name
ARMOOPJ2505020005	RAVULA SUMA	BHGALPJ2502250001	AKULA SRINIVAS
BHGALPJ2502050003	KOTAGIRI VINODHINI	ARMOOPJ2505260005	KATIPALLI RAVIKUMAR
BHGALPJ2505070003	GOVARDHAN MALAVATH	BHGALPJ2505290012	KODAGANDLA VINODA

వేలం సమయం: 11.00 AM మరింత సమాచారం కోసం, నిబంధనలు, షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి రిజిస్టర్ చేసుకోవటానికి, ఆసక్తిగల కొనుగోలుదారుడు శ్రీ రాజ్ కుమార్ సంప్రదించవచ్చు. సమయాభావముతో వేలము ఆ రోజు పూర్తి కాని యెడల మరుసటిరోజు అదే నియమ నిభంధనలకు లోబడి వేలము నిర్వహించబడును. కస్టమర్ మరణించినట్లయితే, వేలంకు సంబంధించిన అన్ని షరతులు అతని/ఆమె చట్టపరమైన వారసులకు వర్తిస్తాయి.

తేది: 11.11.2025
స్థలం: నిజామాబాద్
సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

క్రైం సమాచారం

గుప్పుమంటున్న గుడుంబా



పంట పొలాల్లో తయారు చేస్తున్న గుడుంబా

నార్నూర్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : ఏజెన్సీ ప్రాంతంలోని ఉమ్మడి మండలాలైనా నార్నూర్, గాదిగూడలో కొన్ని పల్లెలు, మారుమూల తండాల్లో గుడుంబా గుప్పుమంటోంది. కొన్నేళ్లుగా స్తబ్దుగా ఉన్న నాటుసారా తయారీ మళ్లీ పుంజుకుంటోంది. గుడుంబా తయారీదారులు గుట్టుచప్పుడు కాకుండా తయారు చేసి రహస్యంగా తరలిస్తూ దందా నడిపిస్తున్నారు. మద్యం ధరలు విపరీతంగా పెరగడంతో పేద, మధ్య తరగతి ప్రజలు నాటుసారా వైపు మల్లుతున్నారు. గుడుంబాను నిరోధించాల్సిన సంబంధిత ఎక్సైజ్ అధికారులు మూలాలపై దృష్టి పెట్టకుండా అడపాదడపా దాడులు చేస్తూ అమ్మకందారులకు అడ్డుకట్ట వేయలేకపోతున్నారనే విమర్శలు జోరుగా వస్తున్నాయి. కొందరు గుడుంబా వృత్తిగా పెట్టుకుని పల్లెల్లో, తండాల్లో జోరుగా దందాను సాగిస్తున్నారు. తాజాగా గాదిగూడ మండలం చిత్రగుడా పరిసర ప్రాంత పంట పొలాల వద్ద ఫుల్‌గా తయారి చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కఠినం మైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

రేషన్ బియ్యం పట్టివేత



రేషన్‌బియ్యంతో పట్టుబడిన డీసీఎం వ్యాన్

దిలావర్‌పూర్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న డీసీఎం వ్యాన్‌ను పోలీసులు సోమవారం ఉదయం పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు టోల్‌ప్లాజా వద్ద కాపు కాసిన పోలీసులు డీసీఎం వ్యాన్ నెంబర్‌ను ఆపి తనిఖీ చేయగా ఇతర బస్తాల్లో డంపు చేసిన రేషన్ బియ్యం బస్తాలు బయటపడ్డాయి. వెంటనే రెవెన్యూ అధికారులకు సమాచారం ఇచ్చారు. అక్కడికి చేరుకున్న డీటీ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి బియ్యాన్ని పరిశీలించారు. కాగా బియ్యం పట్టుకున్న విషయాన్ని ఇటు పోలీసులు, అటు డీటీ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి వివరాలు వెల్లడించకుండా గోప్యత పాటించడం, సంబంధిత వ్యక్తులు పోలీస్‌స్టేషన్ వారితో మాట్లాడటం అనుమానాలకు తావిస్తోంది. పట్టుకున్న బియ్యం విషయంపై అధికారులను వివరణ కోరగా పొంతన లేని సమాధానం చెబుతూ దాటవేశారు. కాగా ఉదయం పట్టుకున్న బియ్యం డీసీఎం రాత్రి వరకు పోలీస్‌స్టేషన్ వద్దనే ఉండటం గమనార్హం.

కేంద్రాల్లో కొనుగోళ్లు ప్రారంభించండి



కుంటాల మండలం లింబా (కే) గ్రామంలో సహకార సంఘం సిబ్బందితో మాట్లాడుతున్న రైతులు

కుంటాల, నవంబరు, 10 : (ఆంధ్రజ్యోతి) : కుంటాల మండలంలోని లింబా (కే) గ్రామంలో నాలుగు రోజుల క్రితం సోయా కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కాని ఇప్పటి వరకు కొనుగోళ్లు ప్రారంభించకపోవడంతో సోమవారం గ్రామానికి చెందిన పలువురు రైతులు ఆందోళనకు దిగారు. వెంటనే కొనుగోళ్లు చేపట్టాలని సొసైటీ అధికారులను నిలదీశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర అందించాలనే ఉద్దేశంతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యం మూలంగా ఆచరణలో సాధ్యం కావడం లేదు. లింబా (కే) గ్రామంలో ఏర్పాటు చేసిన సోయా కొనుగోలు కేంద్రంలో సంబంధిత సహకార సంఘం సిబ్బంది కొనుగోళ్ల విషయంలో జాప్యం వహిస్తున్నారని, ఇప్పటికే సోయా పంట కోసి నెల రోజులకు పైగా గడిచిందని రైతులకు ఒక పక్క ప్రకృతి వైపరీత్యాలు వెంటాడుతున్నప్పటికీ అధికారులు మాత్రం పట్టించుకోకపోవడం విడ్డూరమని గ్రామానికి చెందిన రైతులు సహకార సంఘం సిబ్బందిని నిలదీశారు. సోయాలను శుద్ధి చేయడానికి వాడే యంత్రం (జల్లెడ) లేదని చెప్పడంతో గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో జల్లెడ సైతం కొనుగోలు చేసిన్పటికీ అధికారులు కొనుగోళ్లు ప్రారంభించడం లేదన్నారు. ఇప్పటికైనా కొనుగోళ్లు ప్రారంభించి రైతుల సోయాను కొనుగోలు కేంద్రం నుంచి గోదాంకు తరలించి రైతులకు సకాలంలో డబ్బులు అకౌంట్‌లో జమయ్యేలా చూడాలని గ్రామ రైతులు పేర్కొంటున్నారు.

భూపేటలో సినిమా షూటింగ్



షూటింగ్ ప్రారంభించిన మాజీ సర్పంచ్ అంకవ్వ

ఉట్నూర్, నవంబర్10 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ జిల్లా సినిమా యూనిట్ మండలంలోని బీర్సాయిపేట గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న చిన్న గిరిజన గ్రామమైన భూపేటలో సోమవారం సినిమా షూటింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ అంకవ్వ చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి హీరో ప్రవీణ్ స్నేహితుడితో కలిసిప సన్నివేశంపై క్లాప్ కొట్టించారు. ఈ సందర్భంగా కో-డైరెక్టర్ యాదగిరి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలు మత్తుకు బానిసై జీవితాలను చిత్తుగా చేసుకుంటున్నందున గ్రామీణ ప్రాంతాల యువకులలో చైతన్యం కలిగించి మార్పు తెచ్చే విధంగా సందేశాత్మక చిత్రాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. కవ్వాల్ టైగర్‌జోన్ పరిధిలోని అటవీ ప్రాంతంలోని కొన్ని అనువైన ప్రదేశాలలో సినిమా షూటింగ్ నిర్వహిస్తామన్నారు. హీరో, డైరెక్టర్‌గా ప్రవీణ్ పిట్టల, నటిగా మాన్సీ, డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫి శ్రీకాంత్ అరకుల ఉన్నారన్నారు. నాలుగు పాటలతో, సందేశాత్మక కథతో సినిమా షూటింగ్ పూర్తి చేస్తామన్నారు.

మహనీయుల బాటలో నడవాలి

- జిల్లా విద్యాధికారి దర్శనం భోజన్న

నిర్మల్ చైన్‌గేట్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : విద్యావైజ్ఞానిక రంగాల అభివృద్ధిలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ రూపొందించిన ప్రణాళికలు మహోన్నతమైనవని ఆయన బాటలో నడవాలని జిల్లా విద్యాధికారి దర్శనం భోజన్న పేర్కొన్నారు. సోమవారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని బ్లూ స్టార్ హైస్కూల్‌లో కలాం గుణం ఎడ్యుకేషనల్ యూత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ విద్యా సదస్సులో అయిన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కలాంగుణం సొసైటీ పదాధికారులు సభ్యులకు బ్లూ స్టార్ పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. ఇందులో స్థానిక తాజా మాజీ కౌన్సిలర్ ఇమ్రాన్ ఉల్లా, పాఠశాల ప్రిన్సిపాల్ సయ్యద్ ము జీబ్ ఖాద్రి, మొహమ్మద్ ఇంతియాజ్, సయ్యద్ చాంద్ పాషా, మహమ్మద్ అబ్దుల్ ఖదీర్, షేక్ షాదుల్లా హుస్సేన్, సయ్యద్ కరీం, మహమ్మద్ జుబేర్ ఖాన్, షేక్ షకీల్, అబ్దుల్ ఇస్మాయిల్‌లున్నారు.

మల్లాపూర్‌లో ఘనంగా భీమన్న జాతర



గదలతో ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

లక్ష్మణచాంద, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మల్లాపూర్ గ్రామంలో భీమన్న జాతరను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ భీమన్న పండుగను పురస్కరించుకొని మూడురోజులుగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయంలోని భీమన్న గదలతో 'కర్రపై చేసిన విగ్రహాలు) ఊరేగింపు నిర్వహించారు. గోదావరి జలంతో అభిషేకం చేశారు. ప్రత్యేక పూజలు చేసి ఉత్సవం నిర్వహించారు. ఈ ఉత్సవ సందర్భంగా ఆలయ పరిసరాలలో పెద్దఎత్తున జాతర కూడా నిర్వహించారు. జాతరకు గ్రామస్థులతో పాటు సమీప గ్రామాల ప్రజలు పెద్దఎత్తున హాజరయ్యారు.

మోడల్‌స్కూల్ విద్యార్థుల ప్రతిభ

నార్నూర్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని మోడల్స్ స్కూల్ పూర్వవిద్యార్థులు ప్రతిభ చూపారు. జిల్లా పల్లి దివ్య రాణి ఎలక్ట్రానిక్స్ అండ్ హార్డ్‌వేర్ విభాగంలో నెలకు రూ.20 వేలు వేతనం టాటా ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీలో, జిల్లా పెల్లి భువనేశ్వరి అగ్రికల్చర్ భాగంలో నెలకు రూ.15 వేల వేతనం విజయ ఫర్టిలైజర్ కంపెనీలో వృత్తి విద్యతో ఉపాధి పొందినట్లుగా ప్రిన్సిపాల్ ఎం.ప్రశాంత్ తెలిపారు.

అందెశ్రీకి నివాళి



అందెశ్రీకి నివాళులర్పిస్తున్న విద్యార్థులు

ముథోల్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : ప్రముఖ కవి, గాయకుడు అందెశ్రీ మరణంతో 'నిర్మల భారతి' సాహిత్య, కళా, సాంస్కృతిక, సామాజిక, సేవా క్షేత్రం సభ్యులు సోమవారం ప్రగాఢ సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన రాసిన తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ పూర్తి పాటను పాడి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో సాహితీ క్షేత్రం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తోడిశెట్టి పరమేశ్వర్, బి.వెంకట్, కవులు అంబటి నారాయణ, బొందిడి పురుషోత్తం రావు, హరిహరనాథ, పాటల రాజేశ్వర్, యార సాయినాథ్ రెడ్డి సభ్యులు పాల్గొన్నారు. అందెశ్రీకి నిర్మల్ కవులతో అవినాభావ సంబంధం ఉంది. నిర్మల్ సాహితీవేత్తలను దుఃఖ సాగరంలో ముంచి వేసింది. సంస్కృతోపన్యాసకులు, కవి డా.బి.వెంకట్ తన అనుభవాల ను పంచుకున్నారు.

సోన్ : ప్రముఖ కవి, గాయకుడు అందెశ్రీ మరణం పట్ల జాఫ్రాపూర్ పాఠశాల విద్యార్థులు ఆయన రాసిన తెలంగాణ రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ' పూర్తి పాటను పాడి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి తోడిశెట్టి పరమేశ్వర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏబీవీపీ ఇందూర్ విభాగ్ హాస్టల్ కన్వీనర్‌గా గంగాప్రసాద్

భైంసా, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): అఖిల భారత విద్యార్థి పరిషత్ ఇందూర్ విభాగ్ హాస్టల్ కన్వీనర్‌గా భైంసా మండలం కుంసర గ్రామానికి చెందిన బూదారి గంగాప్రసాద్ ఎన్నికయ్యారు. రెండ్రోజులుగా భైంసాలో జరిగిన ఏబీవీపీ ఇందూర్ విభాగ్ అభ్యాసవర్గ కార్యక్రమంలో భాగంగా ఆ సంఘం ఇందూర్ విభాగ్ ప్రముక్ రేంజర్ల నరేష్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. గంగాప్రసాద్ కొన్నేళ్లుగా ఏబీవీపీలో వివిధ హోదాల్లో పని చేసి విద్యారంగ సమస్యలపై పోరాటాలు చేశారు. దీంతో ఆయన సేవలను గుర్తించిన ఏబీవీపీ రాష్ట్ర ప్రతినిధులు ఎంపిక చేసినట్లు ఇందూర్ విభాగ్ ప్రముక్ నరేష్ తెలిపారు.

ఐసీడీఎస్ సూపర్ వైజర్‌గా శ్రీజని

కుంటాల, నవంబరు, 10 : (ఆంధ్రజ్యోతి) :కుంటాల ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌గా సోమవారం శ్రీజని బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఐసీడీఎస్ పథకం ద్వారా గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలకు అందజేస్తున్నటువంటి అన్ని రకాల పౌష్టికాహారాన్ని అందించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు.

అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సన్మానం

లోకేశ్వరం, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : లోకేశ్వరం మండలంలోని ధర్మోరా గ్రామంలో సోమవారం ధర్మోరా అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు అందరూ కలిసి అడెల్లి పోచమ్మ డైరెక్టర్ మాజీ ఎంపీపీ మామిడి నారాయణ రెడ్డిని ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు మాట్లాడుతూ.. మరిన్ని పదవులు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ICICI Bank
నమోదిత కార్యాలయం: ICICI బ్యాంక్ టవర్, చక్లీ సర్కిల్ సమీపాన, ఓల్డ్ పద్రా రోడ్, వడోదర - 390007
కార్పొరేట్ కార్యాలయం: ICICI బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, ముంబాయి - 400051

బంగారం ఇ-వేలం సహిత ఆహ్వాన ప్రకటన

బంగారు ఆభరణాల సౌకర్యం నిమిత్తం ICICI బ్యాంక్ లిమిటెడ్ ("ICICI బ్యాంక్") నుండి పొందిన ("సౌకర్యం") తమ బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా దిగువ తెలిపిన రుణగ్రహీతలకు నోటీసు జారీచేయడమైనది. వారు బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాలను నవంబర్ 21, 2025న ఇ-వేలం వేయడానికి మాకు తప్పనిసరి అయ్యింది. ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండానే ఖాతాను తొలగించడానికి/ ఇ-వేలం తేదీని మార్పు చేయడానికి ICICI బ్యాంక్‌కు అధికారం ఉంది. వేలం -https://gold.samil.in ఆన్‌లైన్‌లో మ.12:30 గం. నుండి మ.3:30 గం. మధ్య నిర్వహించబడుతుంది. సవివరమైన నియమ నిబంధనల కోసం ఇవ్వబడిన వెబ్‌సైట్‌కు లాగిన్ అవండి. మరణించిన రుణగ్రహీత విషయంలో, వారి న్యాయవారసులకు అన్ని నియమ నిబంధనలు వర్తిస్తాయి.

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖపేరు :ఆదిలాబాద్- రాజీవ్‌నగర్	
664857015020	[illegible]
శాఖపేరు: [illegible]	
220062001449	గుండవేణి అఖిల్
220062000754	మామిడి అక్కమ్మ
220062000993	మామిడి అక్కమ్మ
220062001697	కాంబోజి రమేష్
220062001745	దొనకొండ గంగ కిశోర్
220062001782	రావు క్రాంతి కుమార్
220062001839	ఫర్హాన్ ఎ
220062001896	గద్దెం హారిక
శాఖపేరు :భూపాలపల్లి	
440062002467	రేపాక వెంకటేశ్వర్లు
440062002644	పుల్ల స్వజన్
440062003194	దరావత్ ఈర్యా
శాఖపేరు :బోధన్	
376962007265	సయ్యద్ ఉస్మేన్
శాఖపేరు :బోయిన్‌పల్లి	
761262000245	చిక్కొండ్ర నాగమ్మ
శాఖపేరు :[illegible]	
220162001169	మెరుగు సాయి కిరణ్
220162001407	బంటు లక్ష్మీ
శాఖపేరు :[illegible]	
221862002680	గుంపల్లి వెంకటయ్య
221862002049	బాషమోని విజయ్
శాఖపేరు :గజ్వేల్	
774157000031	జుగల్ కిశోర్ ఉపాధ్యాయ్
శాఖపేరు :హుస్నాబాద్	
787562000698	భైరి రాము
శాఖపేరు :హుజూరాబాద్-తెలంగాణ	
362962005898	గూడెపు శ్రీనివాస్
362962005901	గుర్రం రాజు
362962006286	ప్రణీత జన్ను
శాఖపేరు :హైదరాబాద్-అల్వాపురి టౌన్‌షిప్	
728662001193	అంజిక ప్రసాద్ రావ్
శాఖపేరు :హైదరాబాద్-కొండాపూర్	
424557000013	కిషన్ కుమార్ సింగ్
శాఖపేరు :హైదరాబాద్-ఎల్బీనగర్	
131462001813	అప్పారావు మున్నవ
శాఖపేరు :హైదరాబాద్-రాంపల్లి	
465662000160	గవుజ వెంకటరమణారావు
శాఖపేరు :హైదరాబాద్-తిలక్ రోడ్	
453457000008	విశాల్ ఎం సాహు
శాఖపేరు :హైదరాబాద్ -తుక్కుగూడ	
721362000688	తాళ్ల ప్రభు
శాఖపేరు :హైదరాబాద్-అల్వాల్	
111757000026	ప్రశాంతి తడకమళ్ల
111757000027	ప్రశాంతి తడకమళ్ల
111762002154	వ్యాయపతి బాలరామ్‌దాస్
శాఖపేరు : హైదరాబాద్-చందానగర్	
058857000049	మెనటి మహేష్

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖపేరు :హైదరాబాద్-గచ్చిబౌలి	
111462005740	రాజేష్ గొట్టిముక్కల
శాఖపేరు :హైదరాబాద్-హస్తినాపూర్	
386657000040	సిహెచ్ రమేష్
శాఖపేరు :హైదరాబాద్-కూకట్‌పల్లి	
631262032964	నరేంద్ర భరత్ మరిసె
శాఖపేరు :హైదరాబాద్-మాదాపూర్	
004062025637	సంగీత ఇంగ్లే
004062025616	సంగీత ఇంగ్లే
004062029656	మాదాసు మల్లికార్జున
శాఖపేరు :[illegible]	
286362002126	కత్తుల గాలయ్య
శాఖపేరు :జగిత్యాల	
280862000697	వాగళ్ల సతీష్
280862009248	దొమకంటి రాజేశ్వరి
శాఖపేరు :జనగాం	
070362016723	మాచర్ల కుమార్
070362017781	కందుల మంజుల
శాఖపేరు :కరీంనగర్	
043857000118	సయ్యద్ అతిపుద్దీన్
శాఖపేరు :కరీంనగర్-కోతిరాంపూర్	
240062002013	సయ్యద్ అబ్దుల్ సలాం
శాఖపేరు :కరీంనగర్-మంకమ్మతోట	
130762002628	కడకుంట్ల రాజమల్లేష్
శాఖపేరు :[illegible]	
630857001905	టివి ప్రసాద్‌గుప్తా
శాఖపేరు :[illegible]	
222262001125	అరుకలి గోవిందమ్మ
శాఖపేరు : కోరుట్ల	
775562000685	బల్లే సుమన్
శాఖపేరు :కూకట్‌పల్లి -నిజాంపేట్	
180557000084	మేడిశెట్టి సాయినిఖిల్
శాఖపేరు :లింగంపల్లి	
762162000632	కదాజి గంగాధరరావు
శాఖపేరు :మాదాపూర్	
220762000793	లంక భీమయ్య
220762001103	మొసుగూరి నర్స
శాఖపేరు :మహబూబాబాద్	
750162004048	బోడ రమేష్
750162003414	చిట్టిమల్ల శంకర్
శాఖపేరు : మహబూబ్‌నగర్	
068962030826	సిద్ది శంకరయ్య
068962031354	ఎల్లప్ప కొత్త
068962031419	కనుగంటి శ్రీహరి
068962032004	ఎ సరిత
068962032907	గుండమల్ల అలివేలు
శాఖపేరు : మెదక్	
069062023808	కొత్లోత్ బిజ్జ
069062025281	పూలబోయిన మల్లేశం
శాఖపేరు :మిర్యాలగూడ	
280662007806	మట్టయ్య బెల్లంకొండ
280657000014	బిరి నరేష్
280662008356	గుగులోతు లలిత

రుణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖపేరు :[illegible]	
236757000040	రాజు బంగారి
శాఖపేరు :ముధోల్-ఆంధ్రప్రదేశ్	
204562001717	గజగిరి చిన్న మారుతి
204562006703	ధర్మపురి రాజ్
204562005173	రామబోయిన సురేష్
శాఖపేరు :నాగర్ కర్నూల్	
377762005717	బోయ శ్రీశైలం
శాఖపేరు :నకిరేకల్	
380062005420	వంటిపాక ప్రదీప్
శాఖపేరు :నల్గొండ	
059962009891	మహ్మద్ యూనుస్
శాఖపేరు :పరకాల	
749262002663	మారపెల్లి రేణుక
శాఖపేరు : పెద్దపల్లి	
068362016711	కొమురవెల్లి రమేష్
శాఖపేరు :[illegible]	
286562002116	జంగిరాజు
286562002129	ముస్త్యాల రేణుక
శాఖపేరు :షాద్‌నగర్	
379962005130	రాసూరి వెంకటేశ్
శాఖపేరు :సిద్దిపేట	
069162020851	రామోజు భాగ్యలక్ష్మి
069162023368	యాళ్ల లింగారెడ్డి
శాఖపేరు :సిరిసిల్ల-తెలంగాణ	
363262005077	పేరిళ్ల అనిల్
363262006153	గుర్రిళ్ల ప్రశాంత్
శాఖపేరు : సూర్యాపేట	
280762009545	పాతం స్వాతి
శాఖపేరు :ఉప్పల్	
222362001260	కురువ రామాంజనేయులు
శాఖపేరు :[illegible]	
222462001285	[illegible]
222462001292	బోయ తిరుమలేష్
శాఖపేరు :వనస్థలిపురం	
030462006644	కందుకూరి శివకుమార్
030462006714	వాసుదేవుల రామకృష్ణారెడ్డి
శాఖపేరు :[illegible]	
221362001587	లక్ష్మి లక్కంపల్లి
శాఖపేరు :వికారాబాద్	
395862003590	వి అశోక్
395862003038	చీపెటి సుగుణమ్మ
శాఖపేరు :వనపర్తి	
131162023486	మంద్ల చిన్నమ్మ
131162023745	వంగలి వెంకటమ్మ
131162024573	గవిరెడ్డి నరహరిరెడ్డి
శాఖపేరు : కడప	
067462011061	పి లక్ష్మి శోభ

తేది:11.11.2025
ప్రదేశం : హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి, వికారాబాద్,హన్మకొండ, మహబూబాబాద్, జయశంకర్ (భూపాలపల్లి), జనగాం, మెదక్, కరీంనగర్, జగిత్యాల, జోగులాంబ (గద్వాల్), మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి,నిజామాబాద్, నిర్మల్,మంచిర్యాల్, రాజన్న (సిరిసిల్ల), సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, నల్గొండ, సూర్యాపేట
సం/- అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 107వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

Union Bank of India
107th Foundation Day
Shaping a brighter future together

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్థాపించబడి నేటికి 107 సం॥రాలు పూర్తైన సందర్భంగా ఆదిలాబాద్ యూనియన్ బ్యాంక్ మేనేజర్ శ్రీ కరిపె వినయ్ రాజు గారికి మరియు సిబ్బందికి ఇవే మా హార్ధిక శుభాకాంక్షలు

కార్తికేయ హాస్పిటల్ ఆదిలాబాద్
సురక్ష చిల్డ్రన్ హాస్పిటల్ ఆదిలాబాద్
అగర్వాల్ ఆర్థోపెటిక్ హాస్పిటల్ ఆదిలాబాద్
ఎ.ఆర్.కె. హాస్పిటల్ ఆదిలాబాద్
మాల్వని కాటన్స్ ఆదిలాబాద్
ఆర్.ఆర్. కాటన్స్ ఆదిలాబాద్
శ్రీదర్శన ఇండస్ట్రీస్ ఆదిలాబాద్
సన ఆగ్రో ఇండస్ట్రీస్ బోథ్
నర్సింహ జిన్నింగ్ & ప్రెస్సింగ్ ఫ్యాక్టరి ఆదిలాబాద్
శ్రీ హరి ఫిల్లింగ్ స్టేషన్ ఆదిలాబాద్
బోరంచు శ్రీకాంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు
అల్లూరి సంజీవ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు
చిత్ర అసోసియేట్స్ Er. సందీప్ నాకోడ్ ఆదిలాబాద్
క్రియేటివ్ ఆర్కిటెక్స్ Er. సంతోష్ ఆదిలాబాద్
కె. శ్రీరామ్ అడ్వకేట్
సంజయ్ కుమార్ వైరగేర్ అడ్వకేట్
నర్సింహ కాటన్ మిల్స్ ఆదిలాబాద్
శ్రీ వరసిద్ధి షాపింగ్ మాల్ ఆదిలాబాద్
హనుమాన్ ఆయిల్ ఇండస్ట్రీస్ ఆదిలాబాద్
ఆర్.ఎస్ & హీనా ఆగ్రో ఇండస్ట్రీస్ ఆసిఫాబాద్
ధరణి & చాణక్య కాటన్ మిల్స్ ఆదిలాబాద్
రవి ట్రేడర్స్ ఆదిలాబాద్
బాలాజీ కాటన్ ట్రేడింగ్ కంపని ఆదిలాబాద్
మహలక్ష్మి ఇండస్ట్రీస్ ఆదిలాబాద్


ఫిర్యాదులను స్వీకరిస్తున్న ఎస్పీ జానకీ షర్మిల

సమస్యల పరిష్కారమే లక్ష్యంగా
గ్రీవెన్స్ డే కార్యక్రమం

» ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ జానకీ షర్మిల

నిర్మల్ చైన్‌గేట్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): బాధితుల సమస్య పరిష్కారమే లక్ష్యం గ్రీవెన్స్ డే కార్యక్రమం కొనసాగుతోందని ఎస్పీ జానకీ షర్మిల అన్నారు. జిల్లాకేంద్రంలోని పోలీస్ ముఖ్య కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి నిర్మల్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారులు ఎస్పీకి ఫిర్యాదులను అందజేశారు. దీంతో సంబంధిత పోలీస్ స్టేషన్‌ల అధికారులకు ఫోన్‌ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్రస్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారుడికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డేలో వచ్చిన ఫిర్యాదులు ఆన్‌లైన్‌లో పొందుపర్చాలని ఎస్పీ పేర్కొన్నారు.

రేపు నానో యూరియాపై
అవగాహన ర్యాలీ: ఏవో

లక్ష్మణచాంద, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): నానో యూరియాపై బుధవారం నిర్వహించే అవగాహన ర్యాలీని విజయవంతం చేయాలని మండల వ్యవసాయ అధికారి వసంత్ రావు సోమవారం కోరారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం నుంచి రైతు వేదిక వరకు ఈ ర్యాలీ నిర్వహిస్తామన్నారు. అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు ఈ ర్యాలీలో పాల్గొనాలన్నారు. యూరియా వలన భూకాలుష్యం అధికమవుతున్నందున పరిశోధకుల సూచన మేరకు నానో యూరియాను రైతులు ఉపయోగించాలని మన ప్రభుత్వాలు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నాయని పేర్కొన్నారు.

» నేర అన్వేషణలో జిల్లా పోలీస్ మరో ముందడుగు
» సాంకేతికతకు తోడుగా శ్వానదళం ఏర్పాటుకు సన్నద్ధం
» జిల్లాలో తొలిసారిగా శాశ్వత డాగ్ కన్నెల్ నిర్మాణానికి ఎస్పీ జానకీ షర్మిల శ్రీకారం
» జిల్లాకేంద్రంలో భూమిపూజ



నిర్మల్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): నేరాలను నిర్ధారణ చేయడంలో నేరస్తులను అన్వేషించడంలో జిల్లా పోలీసులు ఎస్పీ జానకీ షర్మిల ఆధ్వర్యంలో మరో ముందడుగు వేశారు. నేరస్తులను గుర్తించడంలో, నేరాలను అన్వేషించడంలో సాంకేతిక వ్యవస్థకు తోడుగా శ్వానదళం (జాగిలాల దళం) ఏర్పాటుకు జిల్లా పోలీస్ శాఖ సన్నద్ధమయ్యింది. జిల్లాలో మొదటిసారిగా తొలి శాశ్వత డాగ్ కన్నెల్ నిర్మాణానికి ఎస్పీ శ్రీకారం చుట్టారు. జిల్లా కేంద్రంలో శాశ్వత డాగ్ కన్నెల్ నిర్మాణం కోసం ఎస్పీ జానకీ షర్మిల సోమవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ఇది నిర్మల్ పోలీస్ శాఖ అభివృద్ధిలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందన్నారు. జిల్లా ఏర్పడిన నాటి నుంచి నిర్మల్‌లో శాశ్వత డాగ్ కన్నెల్ లేదన్నారు. నేరాల అన్వేషణలో, పేలుడు పదార్థాల గుర్తింపులో, పోలీసు శిక్షణ కార్యక్రమాల్లో జాగిలాలు ఎంతో కీలకపాత్రను పోషిస్తాయన్నారు. జాగిలాల దళం ప్రాముఖ్యతను గుర్తించి ఉన్నతాధికారులతో మాట్లాడి జిల్లాకు శాశ్వత డాగ్ కన్నెల్ ఏర్పాటు చేసే




శాశ్వత డాగ్ కన్నెల్ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎస్పీ డాక్టర్ జానకీ షర్మిల, అధికారులతో మాట్లాడుతూ..

దిశగా చర్యలు చేపట్టినట్లు ఎస్పీ పేర్కొన్నారు. ఈ శ్వానదళం (జాగిలాల దళం) ఏర్పాటుతో నిర్మల్ పోలీస్ శాఖకు సాంకేతికంగా, ఆపరేషనల్‌గా మరింత బలాన్ని చేకూర్చినట్లు అయ్యిందని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు. వీలైనంత త్వరగా కన్నెల్ నిర్మాణం పూర్తి చేయాలని సంబంధిత ఏఈ అనిల్‌తో పాటు కాంట్రాక్టర్‌కు సూచించారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న ప్రధాన కార్యాలయం నివాస గృహాల పనుల మీద సమీక్ష నిర్వహించారు. ఈ నెలాఖరులోగా నివాస గృహాలను అందించేలా పనులను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్లు గోవర్ధన్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, కృష్ణ, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు రామ్‌నిరంజన్ రావు, శేఖర్, రమేష్, రామకృష్ణ, ఎస్సైలు, ఆర్ఎస్సైలు, ఏఈ అనిల్, కాంట్రాక్టర్ సహా జిల్లా డాగ్ స్క్వాడ్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

దిలావర్‌పూర్‌లో ఘటన
మృతురాలికి మూడేళ్ల కొడుకు

దిలావర్‌పూర్, నవంబరు 10(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో వివాహిత మహిళ మార్గం లలిత(30) అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం.. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం సిరిచెల్మ గ్రామానికి చెందిన లలితకు దిలావర్‌పూర్ గ్రామానికి చెందిన మార్గం సురేష్‌తో పది సంవత్సరాల క్రితం వివాహమైంది. వీరికి మూడేళ్ల కొడుకు విశాల్ ఉన్నాడు. లలిత ఆదివారం రాత్రి అపస్మారక స్థితిలో ఉండగా భర్త సురేష్ నిర్మల్ ఏరియా ఆస్పత్రికి తరలించాడు. అయితే లలిత అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతురాలి కుటుంబ సభ్యులు మాత్రం మృతురాలి మెడపై గాయాలున్నాయని, ముమ్మాటికీ ఉరేసి చంపి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని అన్నారు. మృతిపై అనుమానాలున్నాయని తగిన విచారణ చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీకి ఫిర్యాదు చేశారు. పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించారు.



మృతురాలి మెడపై గాయాలు, లలిత (ఫైల్)

పంటల కొనుగోళ్లలో
ఎలాంటి లోటుపాట్లు లేవు

» కలెక్టర్ అభిలాష అభినవ్


మాట్లాడుతున్న కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ చైన్‌గేట్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఎక్కడా కూడా అన్ని పంటల కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి లోటుపాట్లు లేవని కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. సోమవారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. దీనిలో భాగంగా జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్‌లో గల వీసీ హాల్ నుంచి కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ... జిల్లాలో ఎక్కడా కూడా అన్ని పం టల కొనుగోలు ప్రక్రియ ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహిస్తున్నా మన్నారు. ఇంకా ఏమైనా పంటల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించనట్లయితే వెంటనే ప్రారంభించాలన్నారు. పంట తేమ శాతం విషయంలో రైతులకు వెసులుబాటు కలిగించాలని అధికారులను ఆదేశించారు. వరి ధాన్యం కొను గోలు కేంద్రాల్లో తప్పనిసరిగా అన్ని సౌకర్యాలు కల్పించాలని వివరించారు. టార్పాలిన్‌లు, గన్ని సంచులు సరిపడినన్ని అందుబాటులో ఉంచుకోవాలని పేర్కొన్నారు. పంటలన్నింటినీ రైతులు ప్రభుత్వానికే అమ్మేలా అధికారులు ప్ర త్యేక శ్రద్ధ వహించాలని వివరించారు. రోజువారీగా కొనుగోలు చేసిన పంటల వివరాలు తమకు అందజేయాలని తెలిపారు. కొనుగోలు చేసిన వరి ధాన్యపు వివరాలు ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియ రోజువారీగా పూర్తి చేసి, రైతులకు సకాలం లో డబ్బులు జమ అయ్యే విధంగా చూడాలన్నారు. పొరుగు రాష్ట్రా నుంచి ధాన్యం జిల్లాలోనికి అమ్మేందుకు తీసుకురాకుండా ఉండేలా అన్ని అంతర్ రాష్ట్ర చెక్‌పోస్టుల వద్ద పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలన్నారు. వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఇబ్బందులు కలిగితే పౌర సరఫరాల టోల్ ఫ్రీ నెం. 9182958858ను సంప్రదించాలని సూచించారు. పంటల కొను గోలుకు సంబంధించి సంబంధిత శాఖల అధికారులంతా సమన్వయంతో పని చేసి, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా నిర్దీత సమయంలో పం టల కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీవో రత్న కళ్యాణి, పౌర సరఫరాల అధికారి రాజేందర్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ సుధాకర్, డీఆర్డీవో విజయలక్ష్మి, వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, డీసీవో నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

● వరద రక్షణ కిట్ల అందజేత


కిట్లను అందజేస్తున్న కలెక్టర్

నిర్మల్ చైన్‌గేట్: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మండల ప్రత్యేక అధికారులకు, భారీ వర్షాలు, వరద లు సంభ వించినప్పు డు ఉపయోగపడే రక్షణ కిట్లను అంద జేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... వచ్చే రోజుల్లో వర్షాలు, వరదల నుంచి రక్షణ పొందేందుకు ఈ కిట్లు ఉపయోగపడతాయని కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలు కాపాడుకునేందుకు అవసరమయ్యే పరికరాలు ఈ కిట్‌లో ఉన్నాయని, వీటిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రత్న కళ్యాణి, జడ్పీ సీఈవో గోవింద్, మండల ప్రత్యేక అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఊపందుకున్న కొనుగోళ్లు


వరి ధాన్యాన్ని రైస్‌మిల్లులకు తరలిస్తున్న దృశ్యం

లక్ష్మణచాంద, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : మండలంలో వరి ధాన్యం కొనుగోళ్లు ఊపందుకున్నాయి. చామన్‌పెల్లి, మునిపెల్లి తదితర గ్రామాల్లో ఇదివరకే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన సంగతి అందరికీ తెలిసిందే. చామన్‌పెల్లి డీసీఎంఎస్ కొనుగోలు కేంద్రం నుంచి 1000 క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు చేసి రైస్‌మిల్లులకు చేరవేశారు. ఆ రైతులకు వారం రోజుల లోపట వరి ధాన్యం డబ్బులు వారి ఖాతాలలో జమ కానున్నాయి. ఇంకా 23 చోట్ల డీసీఎంఎస్, పీఏసీఎస్, డీఆర్డీఏల ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కానున్నట్లు వ్యవసాయ అధికారి వసంత్ రావు, ఐకేపీ ఏపీఎం నారాయణ రెడ్డిలు తెలిపారు. దొడ్డురకం ధాన్యానికి ప్రతీ క్వింటాల్‌కు 2,369 ప్రభుత్వ మద్దతు ధర లభించనుండగా సన్నరకం ధాన్యానికి ప్రతీ క్వింటాల్‌కు 2,389, 500ల బోనస్‌తో కలిపి 2,889 రూపాయల మద్దతు ధర లభించనున్నట్లు వారు వివరించారు. మండలం మొత్తం మీద ఈ ఖరీఫ్ సీజన్‌లో 2,40,000ల క్వింటాళ్ల వరి ధాన్యం దిగుబడి రాగా ఇందులో 1,92,000ల క్వింటాళ్ల సన్నరకం వరి ధాన్యం, 48,000 క్వింటాళ్ల దొడ్డు రకం ధాన్యం దిగుబడి రానున్నట్లు అధికారులు అంచనా వేశారు.

ప్రైవేట్‌కు అమ్ముతున్నవారే అధికం...

ప్రభుత్వం మద్దతు ధర ఇస్తున్నప్పటికీ అత్యధిక మంది రైతులు ప్రైవేట్ దళారులకు అమ్మడానికి మొగ్గుచూపుతున్నట్లు సమాచారం. తేమ శాతం లాంటి నిబంధన లేకుండానే కోత కోసిన వెంటనే సన్నరకం ధాన్యానికి క్వింటాల్‌కు 2,250 చొప్పున చెల్లించడమే ఇందుకు కారణంగా భావిస్తున్నారు. అలాగే తేమ నిబంధనతో 2,500ల నుంచి 2,800లు చెల్లించటం కూడా మరోకారణంగా భావిస్తున్నారు. వరికోతలు ప్రారంభించి దాదాపు 15 రోజులు కావస్తోంది. సుమారు 35 శాతం వరిధాన్యం ప్రయివేట్‌కే అమ్మినట్లు సమాచారం.

దళారులను నమ్మి మోసపోవద్దు

» మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్‌రెడ్డి


కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్ రెడ్డి

మామడ, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని నిర్మల్ మార్కెట్‌కమిటీ చైర్మన్ భీమ్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పొన్కల్, దిమ్మదుర్తి, న్యూ లింగంపెల్లి గ్రామాల్లో డీఆర్డీఏ ఐకేపీ ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతిఒక్కరూ మద్దతు ధరకే ఐకేపీ కొనుగోలు సెంటర్‌లో ప్రభుత్వం మద్దతు ధరకు అమ్ముకోవాలని తెలిపారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం మాధురి, సీసీ బిక్‌సింగ్, తహసీల్దార్ శ్రీనివాస్ రావు, ఎంపీడీవో సుశీల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రాచర్ల వెంకటేష్, వకీల్, కాం గ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, బాపయ్య, వీడీసీ సభ్యులు, గ్రామస్థులు, తదితరులున్నారు.

బంగల్ చెరువులో పర్యావరణాన్ని కాపాడాలి

» కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్‌చైన్‌గేట్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని వినాయకసాగర్ (బంగల్ చెరువు)లో పర్యావరణాన్ని కాపాడాలని స్థానికులు కలెక్టర్ అభిలాష అభినవ్‌కి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పరిశుభ్రమైన చెరువులో కొన్ని ప్రైవేట్ ఆసుపత్రుల నుంచి వస్తున్న వ్యర్థాలతో నీరు తీవ్రంగా కలుషితమవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. చెరువును కాపాడేందుకు శుభ్రత కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వారు కోరారు. కార్యక్రమంలో వెంకట రమణ, గుమ్ముల అశోక్, బోడశ్రీనివాస్, డా. తొగ్గిటి చారి, జంగటి శ్రీనివాస్, పురాస్తు మల్లేష్, ఈదన్నగారి రాజేశ్వర్, తోటరవి, సల్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి..

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం త్వరితగతిన చేయాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఆమె హాజరై ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... ప్రజావాణికి వచ్చే ప్రతి అర్జీపై అధికారులు వెం టనే స్పందించి, సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని సూచించారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను సమీక్షించి, సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లనిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగాలని స్పష్టం చేశారు. మండల ప్రత్యేకఅధికారులు ఫీల్డ్ విజిట్లు నిరంతరం నిర్వహిస్తూ, పాఠశాలల్లో విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల ఫేషియల్ రికగ్నేషన్ హాజరు వ్యవస్థపై పర్యవేక్షణ కఠినంగా ఉండాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలును నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అనంతరం బాల్యవివాహాల నిర్మూలనకు సంబంధించి జిల్లాలో చేపట్టనున్న అవగాహన కార్యక్రమాల గోడప్రతులను కలెక్టర్ ఆవిష్కరించారు. బాల్యవివాహాల నిర్మూలనపై ప్రజల్లో చైతన్యం పెంచేందుకు కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో రత్న కళ్యాణి, జడ్పీ సీఈవో గోవింద్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

పకడ్బందీగా వినియోగించాలి..

నిర్మల్ రూరల్ : గ్రామ పంచాయతీ, జిల్లాపరిషత్, మున్సిపల్ శాఖలకు వివిధ నిధులు, పన్నులు, తదితర రూపేణా సమకూరే నిధులు, ఆదాయాన్ని పకడ్బందీగా వినియోగించుకోవాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం రాత్రి కలెక్టరేట్‌లోని సమావేశమందిరంలో జిల్లాపరిషత్, గ్రామ పంచాయతీ, మున్సిపల్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ... ఆయా శాఖలకు వివిధ రూపాల్లో ప్రభుత్వాలు అందించే నిధులు, స్థానికంగా అద్దెలు, వివిధ పన్నులు, నిర్మాణ అనుమతుల ఫీజులు, లైసెన్సు ఫీజులు, నిర్మాణ అనుమతుల ఫీజులు, సంతలు, లేఅవుట్లు, రిజిస్ట్రేషన్‌లు, తదితర రూపాల్లో సమకూరిన నిధులు, వాటిలోంచి వినియోగించిన నిధుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో జడ్పీ సీఈవో గోవింద్, డీపీవో శ్రీనివాస్, నిర్మల్, ఖానాపూర్‌ల మున్సిపల్ కమిషనర్‌లు జగదీశ్వర్ గౌడ్, సుందర్ సింగ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం


కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బొజ్జుపటేల్


ఆసుపత్రిని తనిఖీ చేస్తున్న ఎమ్మెల్యే

» ఎమ్మెల్యే వెడ్మబొజ్జుపటేల్

ఖానాపూర్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి) : నిరుపేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జు పటేల్ అన్నారు. సోమవారం ఖానాపూర్ మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే పట్టణంలోని ఎంపీడీవో సమావేశ మందిరంలో నిర్వహించిన కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా 40 మంది కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు, 15 మంది షాదీముబారక్ లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి మంజూరైన చెక్కులను అందజేశారు. అనంతరం సత్తెనపల్లి గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సెంటర్ నిర్వాహకులు, అధికారులను ఆదేశించారు. రైతుల సౌకర్యార్థం తమ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందన్నారు. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటను దళారులకు విక్రయించి మోసపోకుండా ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ వేర్వేరు కార్యక్రమాలలో మార్కెట్ కమిటీ చైర్మన్ పడిగెల భూమన్న, వైస్‌చైర్మన్ అబ్దుల్ మాజీద్, ఆత్మ కమిటీ చైర్మన్ తోటసత్యం, సత్తెనపల్లి పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి ఆమంద శ్రీనివాస్, మండల అధ్యక్షుడు దొనికెని దయానంద్, పట్టణ అధ్యక్షుడు నిమ్మల రమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్లు చిన్నం సత్యం, అంకం రాజేందర్, మాజీ సర్పంచ్‌లు బొడ్డు గంగన్న, గుగ్లావత్ రాజు, జిల్లా నాయకులు శెట్టిశ్యామ్ మోహన్‌రావు, తహసీల్దార్ సుజాత, ఎంపీడీవో రమాకాంత్, ఎంపీవో చిక్యాల రత్నాకర్ రావు, ఆర్ఐలు నగేష్, సత్యనారాయణ, సహా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ

పెంబి : రోగులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూడాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేశారు. రోగుల బాగోగులు అడిగి తెలుసుకున్నారు. వైద్య సదుపాయాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రభుత్వం అన్ని విధాలుగా సదుపాయాలు కల్పిస్తుందని రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అందుబాటులో ఉంటూ వైద్యం చేయాలన్నారు. ఆసుపత్రిలో ఎమ్మెల్యే బీపీ చెకప్ చేసుకుని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భూషణం, కాంగ్రెస్ నాయకులు తులాల శంకర్, మేర నర్సయ్య, సుతారి రమేష్, అశోక్ రావు, బాలకృష్ణ, తదితరులున్నారు.

కొనుగోళ్ల పరిమితిని పెంచండి

● మంత్రి తుమ్మలను కోరిన ఎమ్మెల్యే రామరావ్ పాటిల్


మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకు వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్యేలు

భైంసా, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో పత్తి, సోయా కొనుగోళ్ల పరిమితిని పెంచే చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును ఎమ్మెల్యే రామరావ్ పాటిల్ కోరారు. సోమవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్‌శంకర్‌తో కలిసి ఎమ్మెల్యే రామారావు పటేల్ విజ్ఞప్తి చేశారు. సోయా పంట ఎకరాకు 6 క్విం టాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని, ఎకరాకు 7.60 క్వింటాళ్లకు పెంచాలన్నారు. సీసీఐ ద్వారా పత్తిని ఎకరాకు 7 క్వింటాళ్ల నుంచి 12 క్వింటాళ్ల వరకు పరిమితిని పెంచేలా చూడాలని కోరారు. ముథోల్ నియోజకవర్గంలో ఇటీవల కురిసిన భారీవర్షాలతో సోయా పంట దెబ్బతిందని, 20 శాతం డ్యామేజ్ ఉన్న కూడా కొనుగోళ్లు చేపట్టేలా చర్యలు తీసుకోవాల ని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా అసైన్డ్, ఎండోమెంట్, ఇనాం, వక్ఫ్ భూ ముల్లో పంట పండించిన రైతుల పంటలను కొనుగోలు చేసేలా కృషి చేయాలన్నారు. కౌలు రైతులను గుర్తించి వారి పంట దిగుబడులను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు సానుకూలంగా స్పందించారని, రైతాంగానికి మేలు జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు.

13న జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు

నిర్మల్ రూరల్, నవంబరు 10 (ఆంధ్రజ్యోతి): జిల్లాస్థాయి యువజన ఉత్సవాలు పట్టణంలోని ఎన్టీఆర్ మినీస్టేడియంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి గురువారం పత్రికా ప్రకటనలో తెలిపారు. చదువుతో పాటు కలలు, కళాప్రదర్శనలు ఆటల్లో యువతకు పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. పోటీల్లో పాల్గొనే అభ్యర్థులు జిల్లా వ్యాస్తవ్యులై ఉండాలన్నారు.